డిజిటల్ న్యూస్ పేపర్

శుక్రవారం 21, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 3,52,725

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com




రాజకీయాలు వ్యక్తిగత విభేదాలకు కాదు.. ప్రజాసేవకు!

క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు నాయుడు

7లో

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# కార్మిక శాఖకు ఆయనో.. ఖర్మ!





- ఎల్జీపాలిమర్స్ నుంచి వరస వైఫల్యాలు
- పరిశ్రమల్లో పేలుళ్లు, వరస మరణాలు
- డజన్లపై పైగా కార్మికుల మృతి
- అయినా చర్య తీసుకోని గత వైసీపీ సర్కారు
- వైసీపీ అండతో పాతుకుపోయిన ఖర్మ
- కూటమి హయాంలోనూ ఆయనదే హవా
- ఆయనపై ఓ బాధితుడి ఫిర్యాదు
- దానిపై విచారణను తిరిగి ఆయనకే అప్పగించిన కార్మిక మంత్రి
- ఆ సాకుతో మరొక అధికారిని సస్పెండ్ చేసిన ఖర్మ
- సస్పెన్షన్‌ను కోర్టు కొట్టివేసినా పోస్టింగ్ ఇవ్వని ధిక్కారం
- ఖర్మపై ఫిర్యాదును పట్టించుకోని ప్రిన్సిపల్ సెక్రటరీ
- ఆ శాఖలో తమ్ముడు రాజుగారిదే పెత్తనం
- ఆయన కంపెనీకే థర్ పార్టీ సేఫ్టీ ఏజెన్సీ పెత్తనం
- బావగారికి కారు సమర్పించుకున్న ఖర్మ గారి తమ్ముడుగారు
- బావగారితో కోట్ల డీలింగ్ చేసుకున్న తమ్ముడుగారి మేనేజ్‌మెంట్
- కొసరు బావగారి పెత్తనంతో కార్మిక శాఖ బెంబేలు
- పేషీలో బైఠాయించి అడ్డగోలు ఆదేశాలు
- కార్మిక శాఖ వ్యవహారంపై సీఎంఓకు ఫిర్యాదుల వెల్లువ

(మార్తి సుబ్రహ్మణ్యం)

కీలకమైన కార్మికశాఖకు ఆయనో ఖర్మగా మారారు. ఏళ్ల తరబడి అదే విభాగంగా పాతుకుపోవడంతో, ఆ విభాగంలో ఆయన చెప్పిందే వేదం. చేసిందే శాసనం. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో వరసగా 15 ఏళు పనిచేయటంతో, ఉత్తరాంధ్ర ఫ్యాక్టరీ వ్యవహారాలన్నీ కొట్టిన పిండి. పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఆయనదే. కానీ ఎల్జీపాలిమర్స్ నుంచి ఇప్పటివరకూ ఆయన హయాంలో జరిగిన పేలుళ్లు, మృతుల సంఖ్యకు లెక్కలేదు. అయినా ఆయనను కదిలించే దమ్ము ఎవరికీ లేదు. గత వైసీపీ హయాంలో విశాఖను ఏలిన ఓ ఎంపీగారిని అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా సంపాదించి.. మరికొద్ది నెలల్లో రిటైరవుతున్న ఈ ఖర్మగారికి, మరో రెండేళ్లు పొడిగింపు ఇవ్వాలని, ఓ 'మిత్రమ్మ' కమిటీ సిఫారుసు చేసేందుకు సిద్ధంగా ఉన్నారట.

స్టేక్ హోల్డర్సయిన యూనియన్లు, పరిశ్రమ వర్గాలతో మీటింగ్ పెట్టించకుండా తప్పుదోవపట్టించి, తనకు కావలసిన నివేదిక ఇప్పించుకున్నారన్నది ఒక ఆరోపణ. ఖర్మగారు బాగా పనిమంతుడని, రిటైరయినా ఆయననే కొనసాగించాలని సిఫార్సు చేయించుకున్నారన్నది గుసగుస.

మహానాడు ఫోకస్

కార్మిక మంత్రిగా ఎవరొచ్చినా ఆయన చెప్పింది వినాల్సిందే.ఆయన ఇచ్చే ఆఫర్స్ అలాంటివి మరి! ఖర్మగారి తమ్ములుంగారికి ఓ థర్‌పార్టీసేఫ్టీ ఏజెన్సీ ఉంది. కాబట్టి.. రాష్ట్రంలోని కంపెనీలన్నీ తమ్ములుం గారి ఏజెన్సీతో, సేఫ్టీ ఆడిట్ వర్క్ చేసుకోవలసిందే. లేకపోతే ఆ కంపెనీలకు ఇబ్బందులు తప్పవు మరి. తమ్ములుం గారి థర్డ్‌పార్టీ సేఫ్టీఏజెన్సీ, చార్జి ఎంత చెబితే అంత ఫ్యాక్టరీలు చెల్లించాల్సిందే.

పేలుళ్లు జరిగిన కంపెనీని ముందు మూసేయడం.. తర్వాత కంపెనీలతో మాట్లాడుకుని, కొన్ని వారాల్లోనే వాటిని తెరిపించడం ఈ 'ఖర్మ' ఆర్ట్ ఆఫ్ లివింగట. అందుకు వారధులు, సారథులు డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జిల్లా అధికారులే. ప్రస్తుతం ఈ ఖర్మ గారికి కార్మికశాఖలో పెత్తనం చేస్తున్న 'కొసరు బావ'గారు సింకయ్యారట.

ఖర్మ గారి తమ్ముడు రాజు గారి ఏజెన్సీకి.. మొత్తం రాష్ట్రంలోని కంపెనీలకు థర్‌పార్టీ సేఫ్టీ ఏజెన్సీ కాంట్రాక్టు ఇచ్చేందుకు బావగారికి, ఓ పెద్ద కారు బహుమతిగా సమర్పించుకున్నారట. సదరు బావగారు కార్మికశాఖ పేషీలో తిష్టవేసి, దందాల పర్వం కొనసాగిస్తున్న వైనం, అటు నిఘా విభాగానికీ చేరిందట.


ప్రస్తుతం అనేక విమర్శలు, ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్మిక శాఖ ప్రముఖుడికి.. ఈ కొసరు బావగారు, మరో శేఖరుడూ తలనొప్పి సృష్టిస్తున్నారట.

ఇప్పటికే ఈ శాఖ యవ్వారాలు తెలిసిన సీఎం చంద్రబాబు.. సదరు ప్రముఖుడిని పిలిచి, రెండుసార్లు తలంటుపోశారన్నది సచివాలయ వర్గాల సమాచారం.

అయినా 'కొన్ని బలహీనతల' వల్ల ఆ ప్రముఖుడు, వారిద్దరినీ వదులుకోలేకపోతున్నారన్నది సచివాలయ వర్గాల్లో జోరుగా జరుగుతున్న చర్చ. ఇంతకూ ఆ ప్రముఖుడి బలహీనతలను వారిద్దరూ వాడుకుంటున్నారా? అసలు ఆ ముగ్గురి మధ్య ఉన్న రహస్యబంధం ఏమిటి? ఇప్పుడు ఇదే కార్మిక శాఖలో హాట్ టాపిక్.

## డజన్లమంది చనిపోతున్నా డైరక్టర్‌పై చర్యలేవీ?

విశాఖలో ఎల్జీ పాలిమర్స్ విషాదంలో 12 మంది.. అనకాపల్లి జిల్లా సాహితి మిగతా.. 2లో




# సింహం నవ్వింది!

(మార్తి సుబ్రహ్మణ్యం)

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు నవ్వడం తెలియదన్నది ఆయనను దగ్గరగా చూసిన వారికి తెలిసిన నిజం.ఎప్పుడూ గంభీరంగా కనిపించే సీఎం చంద్రబాబునాయుడును ఎమ్మెల్యేల సాంస్కృతిక కార్యక్రమం విభిన్నంగా ఆవిష్కరించింది. మిగతా.. 2లో

# ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం కోసమే వర్గీకరణ



- మాట నిలబెట్టుకుంటున్నాం... 30 ఏళ్ల నిరీక్షణను నిజం చేశాం
- వర్గీకరణపై అపోహలు అవసరం లేదు, ఏ ఒక్కరికీ నష్టం జరగదు
- ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణ
- 2026 జనాభా గణన తర్వాత జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు
- ఎస్సీల హక్కులు, గౌరవాన్ని కాపాడటానికి మొదటి నుంచి కట్టుబడి పని చేశాం
- అంటరానితనంపై అప్పట్లోనే జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాం
- 42 సిఫారసులు ఆమోదించి, 25 జీవోలు తీసుకొచ్చాం
- ఎస్సీలపై వివక్ష అంశాన్ని ప్రస్తావించి సభలో ఉద్వేగానికి గురైన సీఎం

**అమరావతి:** ఎస్సీ వర్గీకరణపై ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే ఆ మాటను నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎస్సీ ఉపకులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్గీకరణ చేశామని తెలిపారు.

1995లో తాను మొదట ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సుదీర్ఘ కాలం పాటు సాగిన వర్గీకరణ అంశం మళ్లీ తన హయాంలోనే సాకారం చేయడం సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై శాసనసభలో గురువారం సీఎం ప్రసంగించారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రాష్ట్రం యూనిట్ గా అమలు చేయాలని నిర్ణయించామని, 2026 జనాభా గణన తర్వాత వర్గీకరణను జిల్లా యూనిట్‌గా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని వివరించారు.

బడుగు, బలహీన వర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకువచ్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బుడగ జంగాలను కూడా ఎస్సీల్లో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపుతామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## మాదిగ దండోరా పేరుతో మందకృష్ణ పోరాడారు

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా అసమానతలపై పోరాడాల్సి రావడం బాధాకరం. నేటికీ కొందరు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మిగతా.. 2లో




# మీకు.. మాకు పోలికా?

- మా కాళ్లల్లో కట్టెలు పెట్టే ప్రయత్నం
- రవీంద్రభారతి కొలువుల పండుగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న మీ కల ఇవాళ నిజం కాబోతుంది. ఇవాళ నియామక పత్రాలు అందుకోబోతున్న 922 మందికి, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు. చిన్నదైనా, పెద్దదైనా మొదటి అవకాశం జీవిత కాలం గుర్తుంటుంది. ఇది మీ జీవితకాలం గుర్తుండి పోతుందని నేను భావిస్తున్నా.

ఈ కారుణ్య నియామకాలు మీ హక్కు. మీ కుటుంబ సభ్యుల నుంచి వారసత్వంగా మీకు రావాల్సిన ఉద్యోగాలు ఇవి. మిగతా.. 2లో

# కార్యకర్తే అధినేత

## నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం కార్యకర్తలతో భేటీ

- ఇకపై ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించాలి
- కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెడుతున్న తెలుగుదేశం
- చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సంచలన నిర్ణయం

**అమరావతి:** కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెడుతోంది. ఇకపై ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం. దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉంది. ఇటీవల కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించి అతిపెద్ద కుటుంబంగా మారిన నేపథ్యంలో కార్యకర్తే అధినేత అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. మిగతా.. 2లో






04 ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే 'జీరో పావర్టీ-పీ4'!



03 గురుకులాల్లో ఆగని ఫుడ్ పాయిజన్ ఘటనలు



04 ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియాపై ఉక్కు పాదం



04 సినిమాల్లో ఏమిటీ అశ్లీలం?



03 విశాఖ స్టీల్‌పై మోడీ ఫార్ములా "సైలెంట్ కిల్లింగ్"!



03 మరుగుదొడ్డిని కట్టించలేకపోయిన వైసీపీ విద్యాశాఖ మంత్రి 'బొత్స'!

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 21, మార్చి 2025 ‖

# ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం కోసమే వర్గీకరణ

**మొదటి పేజీ తరువాయి..**

వెనుకబడి ఉన్నారు. మాది గలకు అన్యాయం జరిగిందని, మాదిగ పేరు చెప్పేందుకు కూడా కొందరు వెనకాడుతున్నారనే ఉద్దేశంతో మాదిగ దండోరా అనే ఆర్గనైజేషన్ పెట్టి మందకృష్ణ పెద్ద ఉద్యమం చేశారు. నేను వారి సమస్యలను ప్రత్యక్షంగా చూశాను. వారు డిమాండ్లు సమంజసమని భావించి 10.09.1996లో జస్టిస్ రామచంద్రరావు కమిషన్ వేశాం.

ఈ కమిషన్ రాష్ట్రమంతా తిరిగి అధ్యయనం చేసి 28.05.1997న నివేదిక ఇచ్చింది. సమాజంలో అసమా నతలు తొలగి, పేదరికం లేని సమాజం లక్యంగా 1997, జూన్ 6న ఎస్సీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరిస్తూ ఉత్వర్తులు ఇచ్చాం. నవంబర్ 30, 1999న నాటి రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ ఆమోదంతో వర్గీకరణ అమల్లోకి వచ్చింది. దీంతో మాదిగలు, ఉప కులాలకు 22 వేలకు పైగా ఉద్యోగాలు వచ్చాయి. అయితే వర్గీకరణ అంశం కోర్టుకు వెళ్లడంతో వర్గీకరణ చేసే అధికారం ఒక్క పార్లమెంటుకే ఉందని 2004, నవబంర్ 5న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

ఈ క్రమంలో నాటి కేంద్ర ప్రభుత్వం వేసిన ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణ అమలైన 2000-2004 మధ్య మంచి ఫలితాలు వచ్చాయని స్పష్టం చేసింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఆగస్టులో సుప్రీం తీర్పు ఇచ్చింది. జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులతో కూడి ధర్మాసనం తీర్పును వెలువరించింది.

### నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా

30 ఏళ్ల క్రితం ఎస్సీ వర్గీకరణకు నేను కమిటీ వేశాను. నాటి నుంచి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేంత వరకూ ఈ సుధీర్ఘ ప్రయాణంలో నేను భాగస్వామిని కావడం అరుదైన అవకాశంగా, నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. సామాజిక న్యాయం కోసం నేను చేసిన ఆలోచన సబబు అని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ద్వారా స్పష్టమైంది.

ఎన్టీఆర్ సామాజిక న్యాయం కోసం అనునిత్యం తపించారు. దేశంలోనే మొదటిసారిగా ఎస్సీ, ఎస్టీలకు శాశ్వత గృహాలు నిర్మించిన వ్యక్తి ఎన్టీఆర్. దేశంలో మొదటిసారిగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకునేందుకు సోషల్ వెల్ఫేర్ స్కూలు పెట్టింది కూడా ఎన్టీఆరే. నాడు ముఖ్యమంత్రిగా ఎస్సీల పట్ల వివక్షను నేను స్వయంగా చూశాను. ఆ రోజుల్లో తెలంగాణలో అయితే బాన్చత్ నీ కాళ్లు మొక్కుతా అనేవారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు నాకు చాలా సమయం పట్టింది.

ఆనాడు బోర్లు, బావుల దగ్గర నీరు తీసుకునేందుకు ఎస్సీలను రానిచ్చేవారు కాదు. వారు చెప్పులు లేకుండా ఊర్లో తిరగాలి. టీ స్టాల్ దగ్గర గ్లాస్ లు వేరే పెట్టేవారు. ఇవన్నీ చూశాక నేను జస్టిస్ పున్నయ్య కమిషన్ వేయగా బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చిత్తశుద్ధితో పనిచేశారు. రాష్ట్రంలో కుల వివక్ష ఉండకూడదనే ఉద్దేశంతో 25 మెమోలు, జీవోలు ఇచ్చాను.

### మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ వేశాం

ఎస్సీ వర్గీకరణపై 15.11.2024లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏక సభ్య కమిషన్ వేశాం. వారు 13 ఉమ్మడి జిల్లాల్లో తిరిగి ప్రజల అభిప్రాయాలు తీసుకున్నారు. 10.03.2025న సమగ్ర నివేదిక ఇచ్చారు. 59 ఉపకులాలను 3 కేటగిరీలుగా విభజించి రిజర్వేషన్లు కేటాయించారు.

గ్రూప్ 1 అత్యంత వెనుకబడింది
గ్రూప్ 2 వెనుకబడింది
గ్రూప్ 3 సాపేక్షంగా తక్కువ వెనుకబడింది

1. గ్రూప్ 1 అత్యంత వెనుకబడిన కేటగిరి -రెల్లి ఉప కులాలకు -1.0%
2. గ్రూప్ 2 వెనుకబడిన కేటగిరీ -మాదిగ ఉపకులాలకు - 6.5%
3. గ్రూప్ 3 సాపేక్షంగా వెనుకబడిన కేటగిరి -మాల ఉప కులాలకు - 7.5%

రోస్టర్ విధానం ప్రకారం మొదట 100 పోస్టులు వస్తే 8 పోస్టులు మాల సామాజిక వర్గానికి వస్తాయి. మాదిగ సామాజిక వర్గానికి 6 శాతం, రెల్లి సామాజిక వర్గానికి ఒక శాతం వస్తాయి. మూడు కలిపితే 15 శాతమవుతుంది. 200 పోస్టులు వస్తే మాల సామాజికి వర్గానికి 15 , మాదిగ సామాజిక వర్గానికి 13 , రెల్లికి 2 పర్సంటేజ్ వస్తుంది. తద్వారా రోస్టర్‌లో అందరికీ న్యాయం జరుగుతుంది.

### కుల వివక్షపై యుద్ధం చేశాం

టీడీపీ ఆవిర్భావం నుంచి కుల వివక్షతపై యుద్ధం చేసింది. గిరిజన భూములు గిరిజనులకే చెందాలని చట్టాన్ని తెచ్చి అమలు చేశాం. 694 జీవో ప్రకారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఎస్సీ, ఎస్టీల సమస్య పరిష్కార కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. అధికారులంతా వారానికోసారి గ్రామానికి వెళ్లేలా ఆదేశాలిచ్చాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం.

దేవాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో అంటరానితనం నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం. అంటరానితనంపై పోరాడే వారికి జిల్లాస్థాయిలో 5 మందికి రూ.10 వేల నగదుతో అవార్డులు , రాష్ట్రస్థాయిలో రూ.25 వేల నగదుతో ప్రోత్సాహకాలు అందించాం. ఎస్సీ మహిళలపై అత్యాచారాలు జరిగితే కలెక్టర్, ఎస్పీలు 24 గంటల్లో వెళ్లి చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చాం. ఎస్సీ అట్రాసిటీస్‌పై ప్రత్యేక కోర్టులు పెట్టాం.

ప్రభుత్వ వ్యయంతో న్యాయవాదులను నియమించాం. సామాజిక సమానత్వంపై క్యాంపులు పెట్టి చైతన్యం తెచ్చాం. రాష్ట్ర స్థాయిలో నోడల్ ఆఫీసర్‌ని నియమించాం. ప్రతి నెలా 30వ తేదీన ప్రతి గ్రామంలో పౌరహక్కుల ఉత్సవాలు జరిపాం.

### సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం

మొదటిసారిగా దళితుణ్ణి లోక్‌సభ స్పీకర్‌ని చేసిన ఘనత తెలుగుదేశానిదే. ఎస్సీ బిడ్డ బాలయోగి స్పీకర్ గా బ్రహ్మాండంగా రాణించి దేశాన్ని మెప్పించాడు. 1999లో దళిత మహిళ ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ ని చేసిన ఘనత కూడా తెలుగుదేశానికే దక్కింది. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీ గా నియమించాం. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షునిగా ఉన్నప్పుడే బి.ఆర్. అంబేద్కర్ కి భారతరత్న వచ్చింది. ఎన్డీఏ ప్రభుత్వంలోనే అంబేద్కర్ ఫోటో పార్లమెంటులో పెట్టారు.

నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గానికి చెందిన కే. ఎల్ .నారాయణన్ రాష్ట్రపతిని చేశాం. నాటి ప్రధాని వాజ్ పేయి సహకారంతో అబ్దుల్ కలామ్ ని రాష్ట్రపతిని చేయడంలోనూ టీడీపీ పాత్ర ఉన్నందుకు గర్వంగా ఉంది. షెడ్యూల్ కులానికి చెందిన రామ్ నాథ్ కోవింద్, గిరిజన మహిళ ముర్మును ప్రధాని మోదీ రాష్ట్రపతులుగా నిలబెట్టారు. వీటన్నింటిలో నేనూ భాగస్వామిని అయినందుకు సంతోషంగా ఉంది. అందరికీ సామాజిక న్యాయం చేసేందుకు ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉంది.

### గత ప్రభుత్వం అన్యాయం చేసింది

గత ప్రభుత్వం ఐదేళ్లలో వెనుకబడిన కులాలకు ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. వారి సంక్షేమం పట్టించుకోలేదు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీల కోసం రూ.804 కోట్ల ఔట్‌లేతో రూ.240 కోట్ల ప్రభుత్వ గ్రాంట్ తో ఆదుకుంది. ఎస్సీ, ఎస్టీలకు 2014 -19 మధ్య సబ్ ప్లాన్ నిధులు అందించాం. మాల, మాదిక సామాజిక వర్గాలకు జనాభా దామాషా ప్రకారం ఆర్థిక వనరులు కేటాయించాం. మేము చేసిన ఎస్సీ వర్గీకరణ వల్ల 22 వేల మందికి లబ్ధి చేకూరింది. గత పాలకులు నేషనల్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి తేకపోగా పోతూ పోతూ బకాయిలు పెట్టిపోయారు.

### పేదరికం లేని సమాజమే నా లక్ష్యం

20 ఇళ్లు మాత్రమే ఉన్న మారుమూల గ్రామంలో నేను పుట్టాను. మా ఊరికి అప్పట్లో సరైన రోడ్డు కూడా లేదు. రోడ్డు వేయించేందుకు ఇంటికో ఎడ్లబండి కట్టి మట్టి తోలేవాళ్లం. రోజుకు ఒకసారి ఊరికి బస్ వచ్చేది. నేను విద్యార్థి దశ నుంచి పోరాటాల్లో ఉన్నాను. అంచెలంచెలుగా ఎదిగాను. ఢిల్లీలో బిల్ గేట్స్ తో మాట్లాడినప్పుడు...30 ఏళ్ల క్రితం నాటి సంగతులు ఆయన గుర్తు చేస్తే చాలా సంతోషం అనిపించింది. రాష్ట్రంలో పేదరికం ఉండకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్న నాకు ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్ సహకరిస్తున్నారు.

ఒకప్పుడు పీ3 తెచ్చి సంపద సృష్టించి పేదలను ఆదుకున్నాం. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాం. ఈ నెల ఉగాది నాడు పీ4 తెస్తున్నాం. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న 10శాతం మంది పేదరికంలో అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మందికి చేయూత నివ్వడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. తూర్పు కాపులకు కుల సర్టిఫికెట్ ఇచ్చే అంశంపైనా కసరత్తు చేస్తాం. సమాజంలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# సింహం నవ్వింది!

**మొదటి పేజీ తరువాయి..**

ఈ కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యేల స్కిట్లు చూసి పగలబడి నవ్వారు. బాబు ఇన్నేళ్లలో చూసిన సీనియర్లు, సహచరులు సైతం బాబు నవ్వును చూసి ఆశ్చర్యపోయారు. చీఫ్ విప్ ఆంజనేయులు, ఎమ్మెల్యే ఈశ్వర్ స్కిట్లు చంద్రబాబును కడుపుబ్బ నవ్వించాయి. ఆ స్కిట్లు చూస్తున్నంత సేపూ ఆయన న వ్వు ఆపుకోలేకపోయారు. ప్రధానంగా అర్థరాత్రి వేళ కార్యకర్తలు ఎమ్మెల్యేలకు ఫోన్ చేసి ఇబ్బందిపెట్టే స్కిట్‌లో చీఫ్ విప్ జీవి ఆంజనేయులు జీవించారు. దానిని చూసిన బాబు జీవీ నటనకు ఫిదా అయ్యారు. వారిద్దరి నటనను బాబు అభినందించారు. ఇక దుర్యోధనుడి పాత్రలో జీవించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు నటన, హావభావాలు తనను ఎన్టీఆర్‌ను గుర్తు చేశాయని బాబు అభినందించారు. ఎప్పుడూ సీరియస్‌గా ఉండే చంద్రబాబు ఇంతగా నవ్వడాన్ని తన జీవితంలో ఎప్పుడూ చూడ లేదని డిప్యూటీ సీఎం పవన్ వ్యాఖ్యానించారు. అటు ఆర్థికమంత్రి కేశవ్ కూడా.. నలభై ఏళ్ల తన అనుభవంలో చంద్రబాబు నవ్విన సందర్భం లేదని, అలాంటిది ఆయనను నవ్వించిన ఘనత తమ ఎమ్మెల్యేల సాంస్కృతిక కార్యక్రమాలేనన్నారు.





# మీకు.. మాకు పోలికా?

**మొదటి పేజీ తరువాయి..**

గత పాలకులు పదేళ్లుగా ఈ నియామకాలను పట్టించుకోలేదంటే.. ఎంత నిర్లక్ష్యం వహించిందో ఆలోచించండి. అలాంటి నిర్లక్ష్యం ప్రజా ప్రభుత్వంలో ఉండకూడదనే ఈ నియామకాలు పూర్తి చేస్తున్నాం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే జీవితాలు బాగుపడతాయని నిరుద్యోగ యువత పోరాడింది. రాష్ట్రం ఏర్పడినా తెలంగాణ కోసం అమరులైనవారి ఆశయాలు నెరవేరలేదు. మేం అధికారంలో రాగానే 57, 924 ప్రభుత్వ ఉద్యోగాలను ప్రజా ప్రభుత్వంలో భర్తీ చేశాం.

కానీ తామే నోటిఫికేషన్లు వేశామని, మేం చేసింది ఏం లేదని కొందరు మాట్లాడుతున్నారు. పదేళ్లు పరీక్షలు నిర్వహించకపోతే నిరుద్యోగుల జీవితాలు ఆగమైన పరిస్థితి మీకు కనిపించలేదా? మీ ఇంటి బిడ్డలకు పదవి పోతే ఇంకో పదవి ఇచ్చుకున్న మీకు తెలంగాణలో ఈ పేదింటి బిడ్డల బాధ కనిపించలేదా? పేదింటి బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చే ఆలోచన ఎందుకు చేయలేదు?

పది నెలల్లో మేం చేసిన పని పదేళ్లలో మీరెందుకు చేయలేకపోయారు ? కేవలం పది నెలల్లో 57, 924 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదు. గ్రూప్ 1, 2, 3 లలో 2వేల పైచిలుకు ఉద్యోగాలకు మరి కొన్ని రోజుల్లో నియామక పత్రాలు అందించబోతున్నాం.

తాము చేయలేదు కాబట్టి మమ్మల్ని చేయనీయకూడదనే ధోరణిలో బీఆరెస్ తీరు ఉంది. అందుకే మా కాళ్లల్లో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆనాడు ఒక వ్యక్తి, ఒక పార్టీ సెంట్రిక్ గా నిర్ణయాలు జరిగితే.. ఇవాళ ప్రజాభీష్టం మేరకు నిర్ణయాలు జరుగుతున్నాయి.

హైదరాబాద్ నగరంలో భవన నిర్మాణ అనుమతుల్లో అక్రమాలు అరికట్టేందుకే బిల్డ్ నౌ పోర్టల్ ను తీసుకొచ్చాం. ఎంతటి వారైనా సరే ఆన్లైన్ లో అనుమతులు తీసుకోవాల్సిందే. ప్రజలకు పారదర్శక పరిపాలన అందించడమే మా ఉద్దేశం.. అదే గుడ్ గవర్నెన్స్.. ఇది తెలంగాణ మోడల్.

ప్రజలు మాపై కోపంగా ఉన్నారని కొందరు మాట్లాడుతున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నియామకపత్రాలు అందిస్తున్నందుకు నాపై కోపంగా ఉన్నారా? అదానీ, అంబానీలతో పోటీ పడేలా ఆడబిడ్డలకు సోలార్ ఉత్పత్తి చేసే అవకాశం కల్పించినందుకు నాపై కోపం ఉంటుందా? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి నందుకా? పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా?

ఎందుకు మాపై కోపంగా ఉంటారు? రేవంత్ రెడ్డికి పట్టు రాలేదని మాట్లాడుతున్నారు. రాజయ్య, ఈటెల లాంటి బలహీనవర్గాలను సస్పెండ్ చేస్తేనే పట్టు వచ్చినట్టా? మేం గడీలలో పెరగకపోవచ్చు. కానీ నల్లమల అడవుల్లో పేదలను చూస్తూ పెరిగాం. అందుకే మాకు మానవత్వం ఉంది.. మీకు మానవత్వం లేదు.

ముఖ్యమంత్రికి విజ్ఞత ఉండాలి. మేం విజ్ఞతను ప్రదర్శిస్తున్నాం. ఆ విజ్ఞత లేకపోవడం వల్లే ఆయన ఫామ్ హౌస్ నుంచి బయటకు రాలేకపోతున్నారు. మిస్ యూనివర్స్ పోటీలపై కూడా కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. పర్యాటక రంగానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం. వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులు తెలంగాణలో ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలను సందర్శించబోతున్నారు.

72 వ మిస్ యూనివర్స్ పోటీలతో ప్రపంచం తెలంగాణ వైపు చూడబోతుంది. భవిష్యత్‌లో వందల కోట్ల ఆదాయం రాబోతుంది. ఫార్ములా ఈ రేస్ ముసుగులో మీరు ప్రభుత్వ సొమ్ము దోచుకున్నారు. మీకు మాకు పోలికా? పట్టింపులేకుండా వ్యవహరించిన విధానం మీది. పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పం మాది.

# కార్యకర్తే అధినేత

**మొదటి పేజీ తరువాయి..**

ఈ మేరకు అన్ని నియోజక వర్గాల్లో ప్రతి బుధవారం ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారికి అండగా నిలవాలని, సమస్యలు పరిష్కరించాలని పార్టీ నాయకులు, శ్రేణులకు ఆదేశాలు జారీ చేశారు. తన నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలను కలుసుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారు

నారా లోకేష్. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ ఫీల్డ్ వర్క్, శంఖారావం ఫీల్డ్ వర్క్, ఓటర్ వెరిఫికేషన్, పార్టీ యాప్స్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరి చిన కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ వారిని అభినందిస్తున్నారు.

### నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం కార్యకర్తలతో సమావేశం

పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల ప్రకారం అన్ని నియోజకవర్గాల్లో ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్యేలు ప్రతి బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి గ్రీవెన్స్ స్వీకరించాలి. మధ్యాహ్నం నుంచి నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించారు.

పార్టీ సంస్థాగత నిర్మాణం, అన్ని విభాగాలు, కార్యక్రమాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించాలని దిశానిర్దేశం చేశారు. సమావేశం అనంతరం మినిట్స్‌ను కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు.

ప్రతి నెల ఇంచార్జి మంత్రులు తమకు కేటాయిం చిన జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించాలి. మొదటి రోజు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించాలి.

రెండవ రోజు పార్లమెంట్ అధ్యక్షులు, జోనల్ కో ఆర్డినేటర్లతో కలిసి పార్టీ క్యాడర్ సమావేశం ఏర్పాటు చేయాలి.

మీటింగ్ మినిట్స్‌ను కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపించాలి. ఎవరైనా మీటింగ్స్‌ను నిర్వహించని పక్షంలో లిఖిత పూర్వక వివరణ ఇవ్వాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఆదేశాలు జారీచేయడం జరిగింది

# కార్మిక శాఖకు ఆయనో.. ఖర్మ!

**మొదటి పేజీ తరువాయి..**

ఫార్మాలో 6 గురు.. నూజివీడు పోరస్ లాబరేటరీస్‌లో 10 మంది.. అచ్చుతాపురం ఎసెన్షియా ఫార్మాలో 17 మంది.. పరవాడలోని సినర్జిన్ ఫార్మాలో నలుగురు.. పరవాడలోని టాగూర్ లాబరేటరీస్‌లో ఇద్దరు కార్మికులు చనిపోయారు. గోదావరి జిల్లాల్లోని ఫ్యాక్టరీల్లో కూడా 14 మంది కార్మికుల వరకూ మృతి చెందారు. ఈ ఫ్యాక్టరీలను అక్కడున్న డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎప్పటికిప్పుడు తనిఖీ చేస్తుండాలి. దానిని డైరక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పర్యవేక్షించాలి.

2014లో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు, సెంట్రల్ ఇన్స్‌పెక్షన్ సిస్టమ్ విధానం తీసుకువచ్చారు. ఆ ప్రకారంగా తమకు అప్పగించిన ఫ్యాక్టరీలను, ఈ డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీ నిర్వహించాలి. కానీ ప్రస్తుతం అనకాపల్లిలో కొనసాగుతున్న ఖర్మగారి విధేయ అధికారి ఒకరు.. విజయనగరం జిల్లాల్లో పనిచేస్తుండగా, ఆయన ఎల్జీపాలిమర్స్, ఎసన్షియా, సినర్జి కంపెనీలు తనిఖీ చేయాల్సి ఉన్నప్పటికీ తనిఖీ చేయలేదు. ఫలితంగా డజన్ల మంది కార్మికులు మృత్యువాత పడ్డారు.

### మంత్రి చెప్పినా డోంట్ కేర్

సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారమైతే.. సదరు అధికారిపై డైర క్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చర్యలు తీసుకోవాలి. కానీ ఆయనపై చర్యలు తీసుకోలేదు. అప్పట్లో కార్మిక మంత్రిగా ఉన్న గుమ్మనూరు జయరామ్.. సదరు అధికారి అనకాపల్లి వంటి ఫోకల్ ఏరియాకు పనికానిరాడని తిరస్కరిం చారు. అయితే జయరామ్ పార్టీకి-మంత్రిపదవికి రాజీనామా చేసిన సాయంత్రానికే, సదరు అధికారిని అనకాపల్లికి బదిలీ చే శారు. ఇప్పటికీ సదరు అధికారి ఇంకా అక్కడే కొనసాగుతుండం విశేషం.

కడప ఎంపి అవినాష్‌రెడ్డి సిఫార్సుతో.. శివశంకర్‌రెడ్డి విశాఖకు




జాయింట్ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా బదిలీ అయితే, ప్రభుత్వం మారినా ఆయన అక్కడే కొనసాగుతున్న వైచిత్రి. ఏసీబీ కేసు ఉన్నా ఖర్మగారు దానిని పట్టించుకోలేదు.

గుంటూరులో వైసీపీ అభిమానిగా ముద్రపడిన అధికారి శివకుమార్‌రెడ్డిని కూడా, సదరు ఖర్మ గారు ప్రమోట్ చేస్తున్నారన్నది మరో ఆరోపణ. చిత్తూరులో ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా పనిచే స్తున్న శివశంకర్‌రెడ్డిపై, వైసీపీకి తీవ్ర అభిమాని అన్న ఆరోపణలున్నాయి. ఆయనను ఇటీవల నెల్లూరుకు ఇన్చార్జిగా బదిలీ చేశారు. ఈ బదిలీలన్నీ ఖర్మ గారు.. కార్మికశాఖ ప్రముఖుడి 'కొసరు బావగారి'ని, మెప్పించి చేసినవేనన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఈ ఖర్మ గారికి బినామీ పేరుతో ఒక ట్రస్టు ఉందట. తనకు వచ్చే మామూళ్లను, ఆ ట్రస్టుకు బదిలీ చేయించుకోవడం ఖర్మగారి ఆర్ట్ ఆఫ్ లివింగట. శని,ఆదివారాలు ఖర్మగారు కాకినాడలో 'సేదదీరతార'ట. దానికోసంకంపెనీలు సారుగారికి విజయవాడ నుంచి కాకినాడకు కార్లు పంపిస్తాయన్నది ఒక ఆరోపణ. కాకినాడ అంటే సారుగారికి అంత లవ్వన్నమాట!

### సేఫ్టీ వర్కుల్లో తమ్ముడే 'రాజా'

ఇక ఆ విభాగంలో థర్డ్‌పార్టీ సేఫ్టీ ఏజెన్సీ చూసే ఖర్మ గారి తమ్ములుం గారు.. సేఫ్టీ వ ర్క్‌కు ఎన్ని లక్షలు డిమాండ్ చేస్తే, కంపెనీలు అంత సమర్పించుకోవలసిందే. ఈ ఏజె న్సీలో ఆయనే 'రాజు'. కా నాడ, శ్రీకాకుళం, ఒంగోలులోని డిప్యూటీ చీఫ్‌లకు రాజు గారు చెప్పిందే వేదమట. ఒక కంపెనీకి సేఫ్టీ డాక్యుమెంటేషన్ కోసం 15 లక్షలు వసూలు చేస్తాడట. అయితే అదే పనిని మిగిలిన ఏజెన్సీలు 2, 3 లక్షల్లో చేస్తాయి. కానీ జిల్లా అధికారులను అడ్డుపెట్టుకుని, తమ్ములుంగారు ఆ ఏజెన్సీలను దరిదాపుల్లోకి రానీయట. ఇందులో కొందరు అధికారులు తమ్ములుం గారి ఏజెన్సీలో, అనధికార వాటాదారులుగా ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఒకవేళ 'తమ్ములుం గారి ఏజెన్సీ రేటు ఎక్కువ. మిగిలిన ఏజెన్సీలు తక్కువ రేటని' ఏదైనా కంపెనీలు ప్రశ్నిస్తే..వారికి నోటీసులు ఇప్పించడం ఈ తమ్ములుం గారి ప్రత్యేకత అన్నది గుసగుస. ఏదైనా అధికారి తమ్ములుంగారు చెప్పింది చేయకపోతే, వారికి బదిలీలు, సస్పెన్షన్లు తప్పవు. దానికి అనామకులతో ఇప్పించే ఫిర్యాదులు అడ్డుపెట్టుకోవడం తమ్ములుం గారి స్పెషాలిటీట.

కొద్దినెలల క్రితం నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెంలో.. ఫ్యాక్టరీలతోతో ఎలాంటి సంబంధం లేని మీ సేవ నిర్వహ స్తున్న ఓ వ్యక్తితో, కార్మిక మంత్రికి ఫిర్యాదు ఇప్పించారు. దీనివెనుక కార్మిక శాఖలో పనిచేసే ఓ ఉద్యోగి హస్తం ఉందన్నది ఓ ఆరోపణ. థర్డ్‌పార్టీ ఏజెన్సీల పేరుతో డైరక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చంద్రశేఖర వర్మ, అనకాపల్లి జిల్లా ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావు, బలగం రవీంద్ర, శ్రీనివాసరావు, సుబ్రమణ్యంపై ఫిర్యాదు చేశారు. అంతవరకూ బాగానే ఉంది.

### ఆరోపణలు వచ్చిన అధికారికే విచారణ బాధ్యతలా?



అయితే దానిని మంత్రి సుభాష్..కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపించకుండా, ఎవరైతే ఆరోపణలు ఎదుర్కొంటున్నారో,అదే చంద్రశేఖర వర్మను విచారణ చేయాలని ఆదేశించడం విచిత్రం. దోషిగా ఉన్న చంద్రశేఖర వ ర్మకు, విచారణ బాధ్యత అప్పగించడం వెనుక కార్మిక శాఖ పేషీలో పనిచేసే ఒక ఉద్యోగి చక్రం తిప్పినట్లు ఆరోపణలు లేకపోలేదు.

అయితే..తనపై కూడా ఫిర్యాదు వచ్చినందున, తాను విచారణ చేయలేనని చెప్పాల్సిన చంద్రశేఖర్ వర్మ, విచారణ బాధ్యతను కృష్ణమూర్తి అనే మరో అధికారికి అప్పగించారు. తర్వాత సదరు అధికారి చేసిన సిఫార్సు మేరకు.. చిన్నారావు అనే అధికారిని సస్పెండ్ చేశారు. సర్వీసులో జూనియర్, పొజిషన్‌లో సీనియర్ అయిన అధికారితో, విచారణ జరిపించడంపై శాఖలో ఆశ్చర్యం వ్యక్తమయింది.

ఇటీవల కడపలో కంపెనీల నుంచి డబ్బులు డిమాండ్ చేశారని, తన బాసు కోసం వసూలు చేస్తున్నానన్న కడప జిల్లా సారు ఫోను సంభాషణను .. కంపెనీ యజమానులు రికార్డు చేసి, కలెక్టర్‌కు వినిపించారట. దానితో ఆగ్రహించిన కలెక్టర్, సదరు జిల్లా అధికారిపై ఏసీబీ విచారణకు ఆదేశించారు. అయితే కార్మికశాఖ పేషీలో చక్రం తిప్పుతున్న ఓ ఉద్యోగి, 'సామాజిక కోణంలో' దానిని నిలిపివేయించార్నది మరో ఆరోపణ.

### హైకోర్టు చెప్పినా బేఖాతర్

అయితే చిన్నారావు అనే అధికారి, తన సస్పెన్షన్‌ను సవాల్ చే స్తూ హైకోర్టుకు వెళ్లారు. కోర్టు కూడా ఆయన సస్పెన్షన్ చెల్లదని స్పష్టం చేసింది. దానితో హైకోర్టు ఆదేశాల ప్రకారం తనకు మళ్లీ పోస్టింగ్ ఇవ్వాలని, చిన్నారావు అనే అధికారి డైరక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. అయితే దానిపై వెంటనే నిర్ణయం తీసుకోవలసిన వర్మ.. ఆయన లేఖను ఆర్థిక శాఖకు పంపించారు. ఆర్థికశాఖ ఈ వ్యవహారంతో తమకు సంబంధం లేదని, ప్రస్తుతం బదిలీపై ప్రభుత్వ నిషేధం ఉన్నందున ఆయనను అక్కడే కొనసాగించాలని స్పష్టం చేసింది.

సంబంధం లేని సస్పెన్షన్లు

అయినా మళ్లీ దానిని సీఎస్‌కు పంపించారు. చిన్నారావును మరోచోటకు బదిలీ చేయాలని కోరారు. దానికి స్పందించిన సీఎస్, చిన్నారావు బదిలీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అయినా ఇప్పటివరకూ ఆయనకు పోస్టింగ్ ఇవ్వకుండా.. నవంబర్ నుంచి వేధిస్తున్న వైనం కార్మికశాఖలో చర్చనీయాంశంగా మారింది. నిజానికి ఈ వ్యవహారంలో ఫ్యాక్టరీలో తనిఖీలు చేయాల్సింది డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కాగా.. సేఫ్టీ ఆడిట్‌తో ఎలాంటి సంబంధం లేని ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావును సస్పెండ్ చేయడం విమర్శలకు దారితీసింది.

కార్మిక శాఖలో అసలు ఆనందం ఆయనదే!

కాగా కార్మికశాఖలో కర్త- కర్మ- క్రియగా వ్యవహరిస్తున్న 'కొసరు బావ'గారి ఆనందానికి అంతులేదన్న ప్రచారం జరుగుతోంది. బదిలీలు, పోస్టింగులు, శాఖలకు సంబంధించిన పనులు, సేఫ్టీ ఏజెన్సీ ఎంపికలన్నీ సదరు కొసరుబావగారి కనుసన్నల్లోనే జరుగుతున్నాయని.. సదరు బావగారు సచివాలయంలోని కార్మిక శాఖ పేషీలోనే బైఠాయిస్తారన్న ప్రచారం, చాలాకాలం నుంచి వినిపిస్తోంది. మరోవైపు కార్మికశాఖ కీలక ప్రముఖుడికి మిత్రుడైన మరో వ్యక్తి కూడా, చక్రం తిప్పుతున్నారన్న విమర్శలూ లేకపోలేదు. ఆ కార్మిక శాఖ ప్రముఖుడు ఈ ఇద్దరి ప్రభావంలో ఉన్న వైనంపై, ఇటీవలఇంటలిజన్స్ కూడా సీఎంఓకు నివేదిక ఇచ్చినట్లు సమాచారం.

బాబు ఆదేశాలు బుట్టదాఖలు

అచ్యుతాపురంలోని ఎసెన్షియా ఫార్మాలో జరిగిన ప్రమాదంలో 17 మంది చనిపోయారు. దానిపై సీఎం చంద్రబాబునాయుడు స్పందించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే దానిపై సంబంధిత డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణపై తక్షణం చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. మళ్లీ అదే అధికారికి ఇన్స్‌పెక్షన్ బాధ్యతలు అప్పగించారు. దీన్నిబట్టి .. ఫ్యాక్టరీస్ విభాగంలో ధిక్కారపర్వం ఏ స్థాయిలో కొనసాగుతుందో స్పష్టమవుతోంది.

03

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, మార్చి 2025

## గురుకులాల్లో ఆగని ఫుడ్ పాయిజన్ ఘటనలు

- నిజామాబాద్ జిల్లాలోని గురుకుల హాస్టల్లో ఫుడ్ పాయిజన్
- 23 మంది విద్యార్థులకు అస్వస్థత

నిజామాబాద్: వర్ని మండలం కోటయ్య క్యాంపస్ లోని ఎస్సీ సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో 23 మంది విద్యార్దులు అస్వస్థతకు గురయ్యారు.బుధవారం ఉదయం హాస్టల్లో పప్పు అన్నం తిన్న విద్యార్దులు, ఉదయం 11 గంటలకు వాంతులు చేసుకున్నారు, వెంటనే వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీలో గురుకులాల పిల్లలను అద్భుతంగా చూసుకుంటు న్నామని చెప్పిన మాటలు అన్నీ ఉత్తి మాటలే అని, క్షేత్ర స్థాయిలో పరిస్థితి దారుణంగా ఉందని విద్యార్థుల తల్లితండ్రులు విమర్శిస్తున్నారు.



## డ్రగ్స్ మహమ్మారిపై ప్రభుత్వం కఠిన చర్యలు

- హెూం మంత్రి సారధ్యంలో చెండాడుతున్న ఈగల్ టీం
- నిరుద్యోగంతో డ్రగ్స్ అలవాటు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం
- ఆలోచన కలిగిస్తున్న డార్క్ డీల్స్ సినిమా
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



విజయవాడ: డ్రగ్స్ మహమ్మారిపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ముఖ్యంగా రాష్ట్ర హెూంమంత్రి అనిత సారధ్యంలో ఈగల్ టీం ఈ విషయంలో చెండాడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ పూర్తిగా విస్మరించిందని, పిల్లవాడిని కూడా డ్రగ్స్ కు అలవాటు చేసిందని మండిపడ్డారు. గురువారం విజయవాడలో సమీరా ఫిలిమ్స్ నిర్మించిన డార్క్ డీల్స్ చిత్రం ట్రైలర్ను మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు.

చిత్ర నిర్మాత కసునూరి మౌలాలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. డ్రగ్స్ ని నియంత్రించడంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వహించిందని , జగన్మోహన్ రెడ్డి పూర్తి విఫలమయ్యాడని మంత్రి ఆరోపించారు. గత ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పూర్తిగా విఫలమైందనీ, ఫలితంగా నిరుద్యోగులు చీడ అలవాట్లకు బానిసలుగా మారారని, మత్తు మార్గాలు చూస్తున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలోమా ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలో హెూంమంత్రి అనిత డ్రగ్స్ పై నిరంతరం పోరాడుతున్నారని ఆమె నేతృత్వంలో పోలీస్ శాఖ ఈగల్ అనే టీం ఏర్పాటు చేసి ఏ మూలాన డ్రగ్స్ ఉన్న పట్టుకునే విధంగా చర్యలు చేపడుతున్నారని చెబుతూ.. ఆమె పనితీరు అమోఘమని మంత్రి కొనియాడారు. డార్క్ డీల్స్ వంటి సినిమాలు వల్ల యువత లో చైతన్యం పెరిగి డ్రగ్స్ బారిన పడకుండా ఉంటారని, ఈ చిత్రం యువతలో ఆలోచనకు దారి తీసే విధంగా ఉందని చెప్పారు.

యువతలో చైతన్యం స్ఫూర్తి కలిగించే ఇలాంటి సినిమాలు రానున్న రోజుల్లో ఎన్నో రావాలని కోరుతూ ఈ చిత్రం నిర్మించిన చిత్ర యూనిట్ ని మంత్రి వాసంశెట్టి అభినందించారు. అలాగే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చెడు దారిలో నడుస్తున్న యువతను సక్రమంగా తమ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇందుకుగాను ఉపాధి శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించి ఎక్కడికి అక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత కసునూరి మౌలాలి మాట్లాడుతూ యువత ఎంతోమంది మత్తుకి బానిస అవుతున్నారన్నారు. యువతి యువకులు వాళ్ళ జీవితాలను ఈ డ్రగ్స్ వల్ల నాశనం చేసుకుంటు న్నారని, అలాంటి వారిలో ఎంతో కొంత మార్పు తీసుకురావడానికి ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. మంత్రి ఎంతో బిజీగా ఉన్నా కూడా మా కోసం సమయాన్ని కేటాయించి ట్రైలర్ విడుదల చేసినందుకు డార్క్ డిల్ స్టీమ్ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంతో ఓపికతో మా ట్రైలర్ ని వీక్షించి చాలా బాగుందని మెచ్చుకున్నారన్నారు. మా టీంకి సమయం కేటాయించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ తేజస్విని, ఆశ ,ఉమా, ఏడుకొండలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



శాసనమండలి సభ్యులుగా పదవీకాలం పూర్తిచేసుకున్న పరుచూరి అశోక్ బాబు, దువ్వారపు రామారావులను సన్మానించిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.






## గిరిజన ఉత్పత్తుల ప్రోత్సాహానికి సహకారం

- మంత్రి లోకేష్

అమరావతి, మహానాడు: సోదరి, రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి సంధ్యారాణి గిరిజన కార్పొరేషన్ వారి ఉత్పత్తులతో కూడిన గిఫ్ట్ ప్యాక్ను గురువారం నాకు బహుమతిగా ఇచ్చారని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. పూర్తిగా ఆర్గానిక్ విధానంలో పండిస్తున్న అరకు కాఫీ ఇప్పటికే అంతర్జాతీయ ఖ్యాతి గడించింది. గిరిజన ఉత్పత్తుల బ్రాండ్ ఇమేజ్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు. ప్రధాని మోదీ, బిల్ గేట్స్ వంటి ప్రముఖులను కలిసినపుడల్లా వారికి అరకు కాఫీతో కూడిన గిఫ్ట్ ప్యాక్ ను అందజేస్తూ విస్తృత ప్రాచుర్యం కల్పిస్తున్నారు. సోదరి కోరిన విధంగా అసెంబ్లీ తరహాలో పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుకు, గిరిజన ఉత్పత్తుల ప్రోత్సాహానికి నా వంతు సహాయ, సహకారాలు అందజేస్తాను.

## అండ్రీ వద్ద భారీ ఎన్ కౌంటర్

- 20మందికి పైగా మావోయిస్టులు, ఓ జవాన్ మృతి

దంతెవాడ, మహానాడు: ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ – దంతెవాడ సరిహద్దుల్లోని అండ్రీ అటవీ ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ సంభవించింది. మావో యిస్టులకు, భద్రతా సిబ్బందికి మధ్య జరిగిన భీకర పోరులో 20 మందికి



పైగా మావోలు మరణించారు. ఎదురుకాల్పుల్లో ఒక జవాను చనిపోయి నట్లు సమాచారం. ఘటనాస్థలిలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీ సులు భారీగా స్వాధీనం చేసుకున్నారు.

## సెలబ్రిటీల మీద కేసులు

హైదరాబాద్, మహానాడు: బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన మరికొందరు సెలబ్రిటీల మీద పోలీసులు కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ ఆరోపణలతో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్‌తో సహా 25 మంది సెలబ్రెటీలపై ఎఫ్ఐఆర్ మియాపూర్ పోలీసులు కట్టారు.

## కనీస మద్దతు ధరను అమలు చేస్తున్న ఏపీ మార్క్‌ఫెడ్

అమరావతి, మహానాడు: ఏపీమార్క్‌ఫెడ్ రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పలు రకాల పంట ఉత్పత్తులకు కనీస మద్దుతు ధర కార్యకలాపాలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా అమలు చేస్తోంది. రైతులకు మద్దతు ఇవ్వడానికి, అమ్మకాల ఇబ్బందులను నివారించడానికి నిబద్ధతతో కూడిన ప్రయత్నంలో భాగంగా ఈ విధానాన్ని అమలు చేస్తోందని సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి. ధర మద్దతు పథకం కింద వివిధ విభాగాల సహకారంతో ఖరీఫ్ 2024-25లో కందిపప్పు, రబీ 2025లో శనగపప్పు, పెసలు, మినుములను సేకరిస్తోందని పేర్కొన్నాయి.

## విశాఖ స్టీల్‌పై మోడీ ఫార్ములా "సైలెంట్ కిల్లింగ్"!

- కుట్రకు కర్త మోడీ.. ఖర్మ, క్రియ బాబు పవన్ లే...
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శ



విజయవాడ, మహానాడు:

విశాఖ స్టీల్‌పై మోడీ ఫార్ములా "సైలెంట్ కిల్లింగ్" అమలవుతోందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా మండిపడ్డారు. ఓవైపు ప్రైవేటీకరణ ప్రశ్నే లేదంటారు. మరోవైపు అమ్మే నిర్ణయంలో మార్పు లేదంటూ లిఖిత పూర్వక సమాధానం ఇస్తారు. విశాఖ ఉక్కుపై కేంద్ర ప్రభుత్వానిది రెండు నాలుకల ధోరణినని ఆమె దుయ్య బట్టారు. ఆమె ఇంకా ఏమన్నారంటే..

పైకి ఆంధ్రుల హక్కుకు గౌరవం ఉందంటూనే లోపల ప్లాంట్ అమ్మే కుట్రకు మోడీ ఆజ్యం పోస్తూనే ఉన్నారు. రూ.11 వేల కోట్ల ప్యాకేజీ ఇచ్చామంటూనే లోలోపల ప్లాంట్ ప్రాణం తీస్తున్నారు. విశాఖ స్టీల్ పై మోడీ ఫార్ములా "సైలెంట్ కిల్లింగ్". కూటమి ప్రభుత్వానిది పచ్చి మోసం. ప్లాంట్ ను ఉద్ధరించామని చెప్పినవన్నీ ఉత్త మాటలే. అంతా మోసపూరితం. అసత్యపు వాగ్దానాలు. విశాఖ ఉక్కుపై ప్రైవేటీకరణ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది. మోదాని కంపెనీకి అప్పనంగా కట్టబెట్టాలని చూస్తున్నారు. విశాఖ ఉక్కును చంపడంలో కర్త మోడీ అయితే ఖర్మ, క్రియ బాబు, పవనే. ముఖ్యమంత్రి చంద్రబాబుని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రశ్నిస్తున్నాం. డిపార్టుమెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అస్సెట్ మేనేజిమెంట్ (దీపం) నుంచి వచ్చిన సమాధానం పై ఏం చెప్తారు? నాలుగేళ్ల క్రితం తీసుకున్న నిర్ణయం నేటికి అమలు అనే సమాధానంపై మీ వైఖరి ఏంటి ?

ప్లాంట్‌ను ఉద్ధరించేందుకు మోడీ ఇచ్చే అచంచలమైన మద్దతు అంటే ఇదేనా? ప్రైవేటీకరణ ఆపకపోవడమేనా వికసిత భారత్ – వికసిత ఆంధ్ర? మీ నిబద్ధత, ఎన్నికల వాగ్దానం, పోరాట స్ఫూర్తికి నిదర్శనం అంటే ఇదేనా? కూటమి ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలి. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణపై ఇప్పటికైనా మోడీ కుటిల ప్రయత్నాలు మానుకోవాలి. వెంటనే స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలి. తక్షణమే అధికారిక ప్రకటన చేయాలి. ఉద్యోగు లను, కాంట్రాక్టు కార్మికులను కుదిస్తూ తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

## స్టేడియంకు వైయస్ఆర్ పేరు తొలగిస్తామంటే సహించం

- మండిపడ్డ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం, మహానాడు:

విశాఖపట్నంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించేందుకు చేస్తున్న కుట్రను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు. పీఎంపాలెంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద వైయస్ఆర్ పేరును తొలగించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా స్టేడియం వద్ద అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ వైయస్ఆర్ పేరును తొల గించాలన్న కూటమి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలను సాగని వ్వమని స్పష్టం చేశారు. మహానేత వైయస్ఆర్ ఆనవాళ్ళను తుడిచేయాలని సీఎం చంద్రబాబు అనుకోవడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు సీఎంగా పనిచేసిన దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి సేవలకు గుర్తుగా విశాఖపట్నం పీఎంపాలెంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు ఆయన పేరును పెడుతూ 2009లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 16 ఏళ్ళుగా డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంగానే ఇక్కడ అనేక అంతర్జాతీయ, జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి. స్టేడియంలో వైయస్ఆర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఈ పదినెలల్లోనే రాష్ట్రంలో ఎక్కడా వైయస్ఆర్ అనే పేరు లేకుండా చేయాలనే కుట్రతో దుర్మార్గంగా వ్యవహరి స్తోంది. దానిలో భాగంగానే 2024 జూన్‌లో అధికారంలోకి రాగానే ఎఎన్‌యులో ఉన్న వైయస్ఆర్ విగ్రహాన్ని తొలగించారు.

బాపట్లలో వైయస్ఆర్ విగ్రహానికి నిప్పు పెట్టారు. సీతకొండ వద్ద ఆనాడు వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ది చేసిన వ్యూపాయింట్‌కు వైయస్ఆర్ పేరు పెడితే దానిని ధ్వంసం చేశారు. రైతుభరోసా కేంద్రాలు, ఆరోగ్యశ్రీ పథకాలకు వైయస్ఆర్ పేరును తొలగించారు. ఇప్పుడు విశాఖ అంతర్జాతీయ స్టేడియంకు ఉన్న వైయస్ఆర్ పేరును కూడా తీసేసేందుకు కుట్ర చేస్తున్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో ఆందోళనలు చేయకుండా సంయమనం పాటిస్తున్నాం. స్టేడియం వద్ద నిరసనలు తెలియ చేస్తామని చెప్పడంతో వైయస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలను పోలీ సులు గృహనిర్భందంలోకి తీసుకున్నారు. అర్థరాత్రి సమయాల్లో నేతల ఇళ్ళకు వెళ్ళి పోలీసులు హంగామా సృష్టించడం దారుణం.

### మరుగుదొడ్డిని కట్టించలేకపోయిన

## వైసీపీ విద్యాశాఖ మంత్రి 'బొత్స'!

- టీడీపీ విజయనగరం పార్లమెంట్ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఎద్దేవా




మంగళగిరి, మహానాడు: శాసనమండలిలో బొత్స సత్యనారాయణ నీతులు వల్లిస్తున్నారని టీడీపీ విజయనగరం పార్లమెంట్ అధ్యక్షుడు కిమిడి నాగార్జున విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నాగార్జున విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. శాసనమండలిలో బొత్స మాట్లాడే మాటలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. బొత్స సత్యనారాయణ విద్యాశాఖ మంత్రిగా ఉండి ఈ రాష్ట్రానికి ఏమీ చేయలేదు. సొంత నియోజకవర్గమైన చీపురుపల్లి నియోజకవర్గానికి, జిల్లాకు చేసింది శూన్యం. వైసీపీ హయాంలో విద్యారంగం కుదేలైంది. 2019 వ సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 39 లక్షల మంది విద్యార్థులున్నారు. 2024లో ఆ సంఖ్య 34 లక్షలకు తగ్గిపోయింది.

వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లి దండ్రులకు నమ్మకం సన్నగిల్లింది. వైసీపీ హయాంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలనుంచి మాన్పించి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించారు.

ఇది చాలా సిగ్గుచేటు. వైసీపీ హయాంలో ఉపాధ్యా యుల బదిలీలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. 11 వందల మంది ఉపాధ్యాయులను అక్రమంగా బదిలీ చేశారు. ఒక్కో బదిలీకి 3 లక్షలు మొదలుకొని 8 లక్షల వరకు అవినీతికి పాల్పడ్డారని పత్రికలు, ఉపాధ్యాయ సంఘాలు కోడై కూశాయి. కిందిస్థాయిలో లక్ష పుచ్చుకోగా.. పై స్థాయిలో ఐదారు లక్షలు తీసుకున్నట్టు తెలుస్తోంది. విద్యార్థులకు నాసిరకం కిట్లు ఇచ్చారు. వాటిలో నాణ్యత లోపించింది. స్కూల్ యూనిఫామ్, బ్యాగులు వెనువెంటనే చిరిగిపోతున్నాయని అనేక కంప్లైంట్స్ వచ్చాయి.

ఏడున్నర లక్షల విద్యార్థులు కిట్లు అదనంగా కొన్నారు. అవి ఏమయ్యాయో లెక్కలు చెప్పాలి. 160 కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో తెలియడంలేదు. చీపురుపల్లిలోని బాయ్స్ హైస్కూలులో ఒక్క మరుగుదొడ్డిని కూడా కట్టించలేకపోయారు. అదనపు తరగతి గదులు నిర్మించాలనుకున్నవి కూడా పూర్తి చేయలేకపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగం ఏవిధమైన అభివృద్ధికి నోచుకోలేదు. గత వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని అన్ని విధాలుగా నాశనం చేసింది. విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. విద్యాశాఖ మంత్రిగా బొత్స, రాష్ట్రానికి, చీపురుపల్లి నియోజక వర్గానికి, విజయనగరం జిల్లాకు ఏం చేశారో సమాధానం చెప్పాలి. 2019లో 39 లక్షల మంది ఉన్న విద్యార్థుల సంఖ్య 2024 నాటికి 34 లక్షలకు పడిపోవడం వాస్తవమా కాదా?బొత్స సమాధానం చెప్పాలి. వైసీపీ హయంలో 5 లక్షల మంది తల్లిదండ్రులు ప్రభుత్వ బడులపై నమ్మకం కోల్పోయి పిల్లలను ప్రైవేట్ బడులకు పంపించిన విషయం వాస్తవం కాదా? 1100 మంది ఉపాధ్యాయులను అక్ర మంగా బదిలీ చేసిన విషయం అందరికీ తెలి సిందే. మంత్రి నారా లోకేష్ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నిజమైన తోడుగా నిలుస్తున్నారన్నారు.



## నైపుణ్యం ఆధారిత గేమ్‌లకే రానా ఆమోదించారు

- దగ్గుబాటి రానా పీఆర్‌టీం స్పష్టీకరణ

హైదరాబాద్, మహానాడు: బెట్టింగ్ యాప్స్‌కు రానా దగ్గుబాటి ప్రచారంపై రానా దగ్గుబాటి పీ ఆర్ టీమ్ గురువారం స్పందించింది. నైపుణ్యం ఆధారిత గేమ్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడానికి రానా దగ్గుబాటి ఒక కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని గడువు 2017లో ముగిసింది. ఆన్‌లైన్ నైపుణ్యం ఆధారిత గేమ్‌లను చట్టబద్ధంగా అనుమతించిన వాటికే రానా ఆమోదం తెలిపారని పేర్కొంది. ఒప్పందాలు చేసుకునే ముందు రానా దగ్గుబాటి న్యాయ బృందం అన్ని భాగస్వామ్యాలను క్షుణ్ణంగా సమీక్షిస్తుంది. చట్టపరమైన సమీక్ష తర్వాత, చట్టానికి పూర్తిగా అనుగుణంగా ఉండేలా ప్లాట్‌ఫామ్‌ను రానా అంగీకరించారు. నైపుణ్యం ఆధారిత గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ను రానా దగ్గుబాటి ఆమోదించడం చట్టానికి పూర్తిగా అనుగుణంగా ఉందని చెప్పడానికే ఈ వివరాలు తెలుపుతున్నామని ఆ బృందం పేర్కొంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శుక్రవారం 21, మార్చి 2025 ॥

## ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియాపై ఉక్కు పాదం

- తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు మంచి మిత్రులు.
- 'ఎక్స్'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్:** జాబ్ క్యాలెండర్ లేదు. కొత్త ఉద్యోగాలు లేవు. నిరుద్యోగభృతి రాదు. అధికారం కోసం అశోక్ నగర్ గడపతొక్కారు. అధికారం దక్కిన తర్వాత నిరుద్యోగుల గొంతునొక్కారు.

న్యాయం కోసం నిలదీసిన దళితరైతు వెంకటయ్య అరెస్టు. దళితరైతు అభిప్రాయం తీసుకున్న జర్నలిస్టులు రేవతి, తన్వియాదవ్ లకు జైలు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ ఇంటి మీద దాడికి యత్నం. ప్రశ్నిస్తే కేసులు నిలదీస్తే దాడులు, జైలు.

రాజ్యాంగం పట్టుకుని దేశంలో తిరిగే రాహుల్ గాంధీకి తెలంగాణలో జరుగుతున్న అరాచక కాంగ్రెస్ పాలన కనిపించడం లేదా ? జాతీయస్థాయిలో కాంగ్రెస్, బీజేపీ ఆగర్భ శత్రువులు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు మంచి మిత్రులు.







## కంభంవారిపల్లి తహశీల్దార్ ఆఫీసులో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అవినీతి!

- ఫేక్ చెక్కు ఇచ్చి పొలం రాయించుకొని బెదిరింపులు
- ఫిర్యాదులు, వినతులు స్వీకరించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి

**మంగళగిరి, మహానాడు:** అన్నమయ్య జిల్లా, కంభం వారి పల్లి మండలం తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాచపల్లి స్వరూప అవినీతి అక్రమాలకు పాల్పడుతూ.. ఆన్ లైన్ లో ప్రజల పేరును తొలగిస్తున్నారని, ఆమె అవినీతి అక్రమాలపై విచారణ జరిపి ఉద్యోగం నుండి తొలగించాలని గోవర్ధన్ అనే వ్యక్తి గురువారం ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. నేతలు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరిలకు వివిధ వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు.

- శ్రీ సత్యసాయి జిల్లా, కొత్త చెరువు మండలం బంగారు చెన్నెపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. విజయ్ అనే వ్యక్తి తమ వద్ద పొలం కొని అడ్వాన్స్ కింద పదిలక్షలకు చెల్లని చెక్కు ఇచ్చి కగితాలు రాయించుకున్నాడని.. తరువాత ఆ కాగితాలు అడ్డు పెట్టుకుని తమను బెదిరిస్తున్నాడని ఫిర్యాదు చేశాడు.
- కడప జిల్లా, సింహాద్రిపురం మద్దలబాయి గ్రామానికి చెందిన బందలదిన్నె మాబి విజ్ఞప్తి చేస్తూ.. తాను సాగు చేసిన చీని చెట్లు పూర్తిగా ఎండిపోవడంతో పెట్టుబడి పెట్టిన రూ. 7 లక్షలు నష్టపోయానని తనకు



ప్రభుత్వం సాయం చేసి ఆదుకోవాలని ఆమె గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేసింది.
- 1986నుండి దినసరి వేతనంతో వైద్యఆరోగ్య శాఖ ప్రకాశం జిల్లా మలేరియా విభాగంలో పనిచేస్తున్న తాము ఎస్సీలమని, తమను ఖాళీగా ఉన్న నాల్గోవ తరగతి ఉద్యోగాల్లో భర్తీ చేసి ఆదుకోవాలని ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం చిన్న దోర్నాల గ్రామా నికి చెందిన ఆర్.వెంకటయ్య తదితరులు విజ్ఞప్తి చేశారు.
- ప్రజల నుండి డబ్బులు వసూలు చేసి బోర్డు తిప్పేసిన సిమ్స్ (సెక్యూరిటీ ఇన్వెస్ట్ మెంట్ మేకింగ్ సర్వీస్) కంపెనీకి సంబంధించిన ఆస్తులను త్వరగా వేలం వేసి మోసపోయిన బాధితులకు పరిహారం అందేలా చూడాలని పలువురు బాధితులు విజ్ఞప్తి చేశారు.
- అన్నమయ్య జిల్లా, మదనపల్లెకు చెందిన ప్రసాద్ రెడ్డి గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేస్తూ.. తన స్థలాన్ని కబ్జా నుండి విడిపించాలని కోర్టు ఆదేశించినా కోర్టు ఆదేశాలను అధికారులు పట్టించుకోవడంలేదని.. కోర్టు ఆదేశాలను దిక్కరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని తన స్థలాన్ని కబ్జా నుండి విడిపించాలని విజ్ఞప్తి చేశారు.



- కృష్ణా జిల్లా, గుడివాడకు చెందిన తాళ్లూరి నిర్మల విజ్ఞప్తి చేస్తూ.. వంగేవరపు జోషి అనే వ్యక్తి మరణాయుధంతో తనపై దాడి చేస్తే.. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. దాంతో వారి కుటుంబ సభ్యులు మళ్లీ తనపై హత్యాయత్నానికి పూనుకున్నారని వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె విజ్ఞప్తి చేసింది.
- అనంతపురం జిల్లా, గార్లదిన్నె మండలం యర్లగుంట్ల గ్రామానికి చెందిన కె.మంగమ్మ విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వేలో తాము సాగు చేసుకుంటున్న భూమిని మరొకరి పేరుపైకి ఆన్‌లైన్ చేశారని.. దీన్ని విచారించి తమకు న్యాయం చేయాలని ఆమె గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

## పునర్విభజనతో దక్షిణాదికి ప్రమాదం



పునర్విభజన ప్రక్రియ వల్ల దేశంలోని వివిధ రాష్ట్రాలలో పార్లమెంట్ స్థానాల సంఖ్యలో రానున్న పెను మార్పులు, వాటి పరిణామాలపై సీఎం రేవంత్ రెడ్డికి గురువారం రాత్రి వారి నివాసంలో కలిసి వివరించి నివేదిక సమర్పించాను.

2003 నుంచి 2008 వరకు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాదిలోని కర్ణాటక, తమిళనాడులో జరిగిన పునర్విభజన ప్రక్రియల నుండి నేటి పార్లమెంట్ స్థానాల పెంపు వరకు నేటి వరకు నేను చేసిన విశ్లేషణను పొందుపర్చడం జరిగింది.

కేంద్రమంత్రులు చెప్పినట్టు జనాభా శాతం లేదా ప్రోరేటా ప్రకారం లేదా 2011 జనాభా ప్రాతిపధికగా తీసుకున్నప్పటికీ దక్షిణాది వాటా లోక్‌సభలో 24 నుంచి 19శాతం, ఇంకా తగ్గే ప్రమాదం ఉందని గణాంకాల్లో వివరించాను.

2014 ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లులో తెలంగాణలో 34, ఆంధ్రాలో 50 అసెంబ్లీ సీట్లు పెంచాలని నిర్దేశించినా... 2026 దాకా పెంచే అవకాశం లేదని.. ఆర్టికల్ 170 అడ్డుపడుతుందని పదే పదే పార్లమెంట్‌లో చెప్పిన కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్‌లో 7 అసెంబ్లీ స్థానాలు విభజన బిల్లు ద్వారా పెంచిందని గుర్తు చేశారు...తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచినందున 84 సీట్లు 2 elections 2018& 2023 కోల్పోవడమేగాక ఎస్సీ, ఎస్టీ సోదరులకి అదనంగా ఇరు రాష్ట్రాలలో రావాల్సిన 20 అసెంబ్లీ స్థానాలు కోల్పోయారని నివేదికలో తెలియజేశాను.

మరో 25 సంవత్సరాలు పార్లమెంట్‌లో సీట్లు పెంపుదల చేయకూడదని ,దక్షిణాది రాష్ట్రాల్లో కూడా దక్షిణాది వాటా ప్రత్యేకించి తెలంగాణ, ఆంధ్ర నష్టపోకుండా చూడాలని కోరడం జరిగింది. ప్రత్యేకంగా ఢిల్లీలో జరిగే సమావేశం నుంచి దక్షిణాదిలోని తెలంగాణ ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి తన వంతుగా అన్ని రకాల ప్రయత్నాలు చేసినందుకు అభినందనలు తెలియజేశాను. ముఖ్యమంత్రి గారు ఈ అంశంపై వెనకడుగు వేసేప్రసక్తే లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**- ఇనగంటి రవికుమార్**
**Analyst-Delimitation & Political**

## సినిమాల్లో ఏమిటీ అశ్లీలం?

- తెలంగాణ మహిళా కమిషన్ ఆగ్రహం



**హైదరాబాద్:** తెలుగు సినిమా పరిశ్రమలో మహిళలతోఅసభ్యకరంగా పాటలు చిత్రీకరించడంపై తెలంగాణ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద నేతృ త్వంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ఇటీవల విడు దలైన కొన్ని పాటలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీ లించారు. సినిమాల్లో మహిళల గౌరవాన్ని కాపాడేలా అన్ని విభాగాలు చొరవ చూపాలని కమిషన్ కోరింది. మహిళలను హీనంగా చిత్రించేలా ఉండే పాటలు, దృశ్యాలకు తగిన నియంత్రణలు ఉండాలంటూ కమిషన్ పిలుపునిచ్చింది. ఈ పాటల్లో మహిళలను హీనంగా చూపిస్తూ, అభ్యంతరకర దృశ్యాలతో ప్రదర్శించారని మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, సినిమా నిర్మాతలు, దర్శకులు, కొరి యోగ్రాఫర్ల ఇలాంటి కంటెంట్‌ను ప్రోత్సహించ కూడదని హెచ్చరిక జారీ చేసింది.

మహిళలను అవమానించే విధంగా పాటలు చిత్రీకరించడం మహిళల హక్కులకు భంగం కలిగించే చర్య అని కమిషన్ పేర్కొంది."ఇలాంటివి మళ్లీ కొనసాగితే, సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోము," అని నేరెళ్ల శారద హెచ్చరించారు.


## పాస్టర్ల వేతనాలు రూ.12.82 కోట్లు విడుదల

- మే 2024 నుండి చెల్లింపు
- రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో క్రైస్తవ పాస్టర్లకు గౌరవ వేతనాల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12.82 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం ఈ మేరకు అమరావతిలో ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు నెలకు ఒక్కొక్కరికి రూ. 5000 ప్రకారం గౌరవ వేతనం ఇస్తున్నట్టు తెలిపారు. గత ఏడాది మే నెల నుంచి పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపునకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటికే గత నెలలో రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు 6 నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ను పూర్తి చేసి రూ. 45 కోట్లు చెల్లించిన విషయం తెలిసిం దేనని పేర్కొన్నారు.మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మంత్రి విమర్శించారు.

మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.








అసెంబ్లీ సిబ్బంది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ఫొటోలు తేయించుకొనేందుకు ఉత్సాహం చూపారు. వారిని నవ్వుతూ పలకరించి ఫొటోలు ఇచ్చారు

## పోలీస్ ఇన్స్‌స్పెక్టర్ల ప్రమోషన్ల వివాదం కోర్టులో ఉంది

- హోం మంత్రి అనిత



**అమరావతి, మహానాడు:** పోలీస్ సంక్షేమం గురించి మొదట ఆలోచించింది కూటమి ప్రభుత్వమే... డీఎస్పీ ప్రమోషన్‌లు ఇవ్వకపోవడానికి కారణం హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సీనియారిటీ జాబితాను సవరించడమే. 2017లో హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం 2018లో సీనియారిటీ జాబితాను ప్రభుత్వం జారీ చేసిందని హోంమంత్రి అనిత తెలిపారు. పోలీస్ ఇన్స్ పెక్టర్ల ప్రమోషన్లపై బీజేపీ ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు అనిత సమాధానం ఇచ్చారు. ఇచ్చిన సీనియారిటీ లిస్టులో 1995కు చెందిన డీఎస్పీ వెంకటేశ్వర్లు.. సీనియారిటీని నిర్ణయించాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పోస్టులకు సంబంధించిన వివాదం కోర్టులో ఉండడం వల్ల ప్రమోషన్లకు ఇబ్బంది ఉంది. సీనియారిటీ లిస్టును పక్కన పెట్టాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో కొంతమంది డీఎస్పీలుగా ప్రమోట్ అయి మళ్లీ సీఐలుగా పనిచేయాల్సిన పరిస్థితి వచ్చిందని, వాళ్ల కోసం సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా వారికి ప్రమోషన్లు కల్పించాం. దానివల్ల సీఐ, ఎస్సై పోస్టుల్లో ఖాళీలు ఏర్పడ్డాయని తెలిపారు.

తెలంగాణలో కోర్టు ఇష్యూ లేకపోవడం వల్లే ప్రమోషన్లు జరుగుతున్నాయి. కొత్త పోస్టులు కల్పిస్తే ఏడాదికి ఒక్కో వ్యక్తికి రూ.11,75,325 ఆర్థిక భారం పడుతుంది. ఏడాదికి ప్రభుత్వంపై మొత్తం రూ.101,31,30,150 భారం పడుతుంది. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా కూడా త్వరలోనే సాంకేతిక అడ్డంకులను తొలగించి ప్రమోషన్లు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇప్పటి వరకు 862 మంది పోలీస్ ఇన్ స్పెక్టర్లు (సివిల్) ఆరేళ్ళ సర్వీసు పూర్తి చేశారు. 1995 బ్యాచ్ కు చెందిన 65 మంది ప్రమోషన్ల విషయంలో ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కానీ వారు కోర్టును ఆశ్రయించడం వల్ల ఆలస్యమైంది. త్వరలోనే కోర్టు అనుమతితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక కమిటీ ఏర్పాటు చేస్తాం. కమిటీ ద్వారా చర్చించి సమస్యకు పరిష్కారం తీసుకొస్తాం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, మార్చి 2025

## ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలి

◆ రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ, మహానాడు:** ఒక కుటుంబం... ఒక పారిశ్రామికవేత్త సాధకను స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు, మేనేజర్లతో రెండు రోజులపాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన వర్క్ షాప్ కు మంత్రి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక సంఘాల వారీగా రుణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు ఆర్థిక దావాదేవీలను ఎప్పటికప్పుడు నమోదు చేసే విధంగా సమగ్రంగా పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు.

ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సంఘాల పుస్తకాలను అంతర్గత ఆడిట్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బోగస్ గ్రూపుల ఏర్పాటు చేసుకొని బ్యాంకు నుండి అక్రమంగా రుణాలు పొందడాన్ని పూర్తిగా నివారించాలని అన్నారు. ఎస్ ఆర్ ఎల్ ఎం ఐడి ఉన్న గ్రూపులకే బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. స్త్రీనిధి రుణాలు నూటికి నూరు శాతం వసులయ్యే విధంగా పథక సంచాలకులు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి సూచించిన విధంగా ఒక కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త సాధకను ప్రతి సీసీ, ఏపీఎంలు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలని నిర్దేశించారు.

ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే క్రమంలో సంఘ సభ్యులకు కావలసిన సాంకేతికపరమైన శిక్షణ, వ్యాపార సంస్థల నిర్వహణలో మెలుకువలు, మార్కెటింగ్ లింకేజ్ ఏర్పాటుపై జిల్లాస్థాయిలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలు అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం ఏర్పాటు చేసుకొని సేవలందించాలని మంత్రి కోరారు. సభ్యుల జీవనోపాధుల మెరుగుదలకు ఇప్పటికే ఖైతీ, నాబార్డ్, ఉఐయ్ ఆక్సా, బుజ్జరీ ఫౌండేషన్, ఫ్లిప్ కార్ట్, వృత్తి, క్యాపిటలిస్ట్ మేనేజ్మెంట్ సర్వీస్, ఫామ్ వేద వంటి సంస్థలతో ఇప్పటికే ఎంఓయులు చేసుకున్నామని, వారి ద్వారా వివిధ రంగాల్లో జీవనోపాధులు మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా విజిలెన్స్ వింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా సెర్ప్ సీఈవో కు సూచించారు. సీవీడ్ కల్టివేషన్, హేలో పైలెట్స్ సాగుకు సంబంధిత సాంకేతిక పరిజ్ఞానాన్ని జాతీయ ఉప్పు, సముద్ర రసాయనాల పరిశోధన సంస్థ సహకారం తీసుకోవాలని, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన ఉప్పు తయారీకి చర్యలు చేపట్టడం ద్వారా సముద్ర ఒడ్డు గ్రామాల్లోని జాలర్ల జీవనోపాధుల పెంచే అంశంపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈవో వాకాటి కరుణ, చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాతీయ ఉప్పు, సముద్ర రసాయనాల పరిశోధన సంస్థ సంచాలకులు కన్నన్ శ్రీనివాస్, సెర్ప్ అదనపు సీఈఓ శ్రీరాములు నాయుడు, డైరక్టర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ప్రాజెక్ట్ మేనేజర్లు పాల్గొన్నారు.

## ‘పోలవరం’కు కేంద్రం అన్యాయం

◆ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**విజయవాడ, మహానాడు:** కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు విషయంలో చేస్తున్న అన్యాయం విషయమై ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో బాలోత్సవ భవన్లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రామకృష్ణ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్లో కొన్ని చిన్న సవరణలు చేయకపోతే పోలవరం ప్రాజెక్టుకు శాశ్వతమైన నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ విషయమై తక్షణమే ఎంపీలు స్పందించి పార్లమెంట్ లో సవరణ కోసం ప్రతిపడించాలని డిమాండ్ చేశారు.

పోలవరం ప్రాజెక్టు అనేది ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దివంగత రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏకకాలంలో మొదలుపెట్టిన 86 ప్రాజెక్టులులో పోలవరం ప్రాజెక్టు అనేది రాజశేఖర్ రెడ్డి కలల ప్రాజెక్టు, అప్పటి యూపీఏ ప్రభుత్వంలో కేంద్రం నుంచి ఈ ప్రాజెక్టుకు రావలసిన అనుమతులు అన్ని రాజశేఖర్ రెడ్డి సాధించడం రాష్ట్ర ప్రజలకు విదితమే.

2004-09 మధ్యలో ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం ప్రయత్నించి అందుకు అవసరమైనటువంటి అన్ని చర్యలు తీసుకొని చిట్టచివరిగా కేంద్ర మంత్రివర్గ ఆమోదం కొరకు కేంద్ర జలశక్తిశాఖ ఫైలును పంపడం, అప్పట్లో ఎలక్షన్ కోడ్ రావడంతో ఆగిందన్నారు.

ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సీపీఎం మధు, ప్రత్యేక హోదా విభజన హామీలు సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి దొన్నెపూడి శంకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యసేవల బలోపేతానికి సమగ్ర ప్రణాళిక

◆ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**హైదరాబాద్, మహానాడు:** ప్రభుత్వ హాస్పిటళ్లలో అధునాతన సౌకర్యాల కల్పనకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సరిపడా హెచ్ ఆర్, ఎక్విప్మెంట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, డ్రగ్స్, శానిటేషన్‌లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవల బలోపేతానికి సమగ్ర ప్రణాళిక రూపకల్పనపై హైదరాబాదులోని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షలో మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజలకు నమ్మకం కలిగేలా బ్రాండింగ్ చేయాలని, అన్ని రకాల డయాగ్నస్టిక్ సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా సమగ్ర ప్రణాళికను రూపొందిస్తున్నామని చెప్పారు.

టూల్స్ అండ్ ప్లాంట్స్ నిర్వహణ కోసం అన్ని హాస్పిటళ్ల సూపరింటెండెంట్లకు నిధుల కేటాయిం చాలని, జవాబుదారీతనం ఉండే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ ఆసుపత్రి సూపరింటెండెంట్‌లపై ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. గత సంవత్సర కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ఐపీ, ఓపీ, ఇతర సర్జరీల సంఖ్య పెరిగిందని, అన్ని ఆసుపత్రులలో సరిపడా డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందిని త్వరలోనే నియమిస్తామని తెలిపారు.

వైద్యవిధాన పరిషత్‌ను డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మారుస్తామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పల్లె దవాఖాన, పట్టణ దవాఖాన, పిహెచ్సి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో నిర్ధారించిన అన్ని రకాల వైద్య సేవలు విధిగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 90 శాతం వైద్య సేవలు జిల్లా స్థాయిలోని ప్రభుత్వ



హాస్పిటళ్లలోనే అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతామని చెప్పారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తూ, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎం.డి హేమంత్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ లు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

◆ మంత్రి లోకేష్‌కు లబ్ధిదారుల కృతజ్ఞతలు

**మంగళగిరి, మహానాడు:** మంగళగిరి నియోజకవర్గంలోని ప్రజలు కష్టకాలంలో ఉంటే తక్షణమే స్పందించి మంత్రి నారా లోకేష్ వారికి అండగా నిలుస్తున్నారని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు అందజేశారు. 6వ వార్డుకు చెందిన ఆకులూరి ప్రసన్నకుమార్‌కు రూ.8,41,988 లను సీఎం ఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించారు. 15వ వార్డుకు చెందిన మంచాల శ్యాంసుందర్‌కు రూ.50,891వేలు, 12వ వార్డుకు చెందిన మహమ్మద్ సాదిక్‌కు రూ. 20,541 వేలు, 9వ వార్డుకు చెందిన గంజి లీలాకు రూ. 1,00,290 విలువైన చెక్కులు అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, తాడిబోయిన వెంకటేశ్వర్లు, వంగర సదా శివరావు, నందం బాబురావు, పందిరి వెంకన్నబాబు, జొన్నాదుల రామాంజనేయులు, నైనాల లావణ్య, మల్లెల కల్యాణ్ చక్రవర్తి, మహమ్మద్ ఇబ్రహీం, మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్టి, సంకా బాలాజీ గుప్తా, కొదమల సైమన్, గోసాల రాఘవ మల్లెల నాగయ్య, ఎండి ఆరిఫ్, బుల్లా రాము, రావూరి విజయనంద్, బచ్చల హానక్, పొట్టాబత్తుల నరసింహరావు, కామినేని భగవంతరావు, కందులపురం లక్ష్మయ్య, ఎనుముల ఆనందబాబు, ఇందనం కనకరావు తదితరులు పాల్గొన్నారు.

## గత అయిదేళ్లలో బూతులు, బెదిరింపులు!

◆ కూటమి ప్రభుత్వంలో ఆటలు, నాటికలు

◆ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**విజయవాడ, మహానాడు:** శాసన సభ్యులు, మండలి సభ్యుల్లో ఐక్యత, పోరాట పటిమకు క్రీడా, సాంస్కృతిక పోటీలు ఉపయోగపడతాయని, ఇదే సమష్టి స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవుదామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఇక్కడ గురువారం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం పవన్ మాట్లాడారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. గత అయిదేళ్లలో శాసన సభ్యులంటే బెదిరింపులు, బూతులు అనే ధోరణిని చూశారు... ఆ పరిస్థితి నుంచి బయటకు వచ్చి శాసన సభ్యుల్లో ఓ సుహృద్భావ వాతావరణం, సోదరభావం పెంపొందించేందుకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం శుభ సంప్రదాయం.

ఐక్యతతో, పోరాట పటిమతో, సమష్టిగా ముందుకు సాగడానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. రెండు రోజులుగా సాగిన క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో శాసనసభ్యుల పెర్ఫామెన్స్ చూసిన తర్వాత జస్ట్ వావ్... అనిపించిందని చెప్పారు. శాసన సభ్యుల కామెడీ స్కిట్లు చూస్తే నా గబ్బర్ సింగ్ సినిమా పోలీస్ స్టేషన్ సీన్ గుర్తుకువచ్చింది. మనసారా నవ్వుకున్నాను. చాలా రోజులపాటు తల్చుకొని మరీ నవ్వుకునేంత ఎంజాయ్ చేశాను. ఇదో అద్భుతమైన రోజు. ముఖ్యంగా శాసనసభలో ఎస్సీ వర్గీకరణ మీద తీర్మానం చేసి పంపిన రోజు. చంద్రబాబు చొరవ, మంద కృష్ణ పోరాటం స్ఫూర్తితో సుమారు 3 దశాబ్దాల పోరాటానికి విజయం సాధించిన ఈ రోజున ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం నిజంగా అభినందనీయం.

చంద్రబాబు తనివితీరా నవ్వడం చూశాను. ఎప్పుడూ పాలన, భవిష్యత్తు మీద ఆలోచనలతో గుంభనంగా ఉండే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా రోజులు తర్వాత మనసారా నవ్వడం చూశాను. ఒక శాసనసభ్యుడికే బోలెడు పనులు, సమస్యలు ఉంటాయి. అలాంటిది ఓ రాష్ట్రాన్ని మొత్తం చూసుకోవల్సిన బాధ్యత ఉన్న ముఖ్యమంత్రి నిత్యం ఆలోచనలతోనే ఉంటారు. గుంభనంగా ఉండే ఆయన మోముపై నవ్వుల పువ్వులు పూయించిన శాసన సభ్యులకు, మండలి సభ్యులకు మన స్ఫూర్తిగా ధన్యవాదాలు. ఇలాంటి సత్సంప్రదాయం మనలో ఐక్యతను నింపుతుంది. వేర్వేరు పార్టీల నుంచి వచ్చిన సభ్యులుగా ఒకే కూటమిలో ఉన్న మనకు ఇలాంటి పోటీలు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. ఇలాంటి సంప్రదాయం ఎల్లపుడూ కొనసాగాలి. శాసనసభ్యుల్లో ఉన్న ఈ స్ఫూర్తి చూస్తే ముచ్చటేసింది. చిన్నప్పటి నుంచి క్రీడలకు నేను కాస్త దూరం. అయినప్పటికీ వచ్చే ఏడాది నేను కూడా ఏదైనా పోటీలో పాల్గొనేందుకు ప్రయత్నిస్తాను.

సభాపతి అయ్యన్న పాత్రుడుకి ధన్యవాదాలు. స్వతహాగా హాస్య చతురతతో ఉండే సభాపతి అయ్యన్న పాత్రుడు చొరవ తీసుకొని ఈ పోటీలు నిర్వహించడం శుభ పరిణామం. సభ్యులు కూడా అంతే ఉల్లాసంగా పోటీల్లో పాల్గొన్నారు. దుర్యోధనుడిగా ఏక పాత్రాభినయం చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుకి, బాలచంద్రుడిగా చేసిన దుర్గేష్‌కి, ఇతర సభ్యులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఒకప్పుడు రాష్ట్రంలో ఉన్న అరాచక ప్రభుత్వాన్ని సాగనంపడానికి అంతా ఏకమై ముందుకు సాగాం. ఇప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడానికి ఇదే స్ఫూర్తితో ముందుకు వెళదాం.

## సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆకట్టుకున్న చీఫ్ విప్ జీవీ స్కిట్



**విజయవాడ, మహానాడు:** మూడు రోజుల పాటు జరిగిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల చివరి రోజు స్కిట్‌తో అందర్నీ కడుపుబ్బా నవ్వించారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాజకీయ నాయకులు ఎదుర్కొనే చిత్రమైన పరిస్థితులను కళ్లకు కట్టింది ఆంజనేయులు బృందం. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఇదీసంగతి అంటూ హాస్య నాటకం ప్రదర్శించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, కూన రవికుమార్, పాశం సునీల్, అరవింద బాబు, వర్ల కుమార్ రాజా అందర్నీ ఆకట్టుకున్నారు. చీఫ్‌విప్ జీవీ, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మధ్య సన్నివేశాలతో మొదలైన నాటకం ఆద్యంతం నవ్విస్తునే సాగింది. నాయకులు ఎదుర్కొనే క్లిష్ట పరిస్థితుల్ని సున్నితంగా చెప్పింది. విష్ణు కుమార్ రాజు తమ ఊరి అల్లుడిని మొదలు పెట్టమంటూ అడిగే విన్నపంతోనే అందరిలో నవ్వులు మొదలయ్యాయి.

తమ కుమారుడికి సీట్ కావాలని... సబ్జెక్ట్ లు పాస్ కాకపోయినా తెలుగుదేశం నేతలకు చెందిన నారాయణ, భాష్యం, విజ్ఞాన్, ఎన్నారై కళాశాలల్లో సీటు ఇప్పించాలంటూ అమాయక పాత్రలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆ నవ్వులు మరింత పెంచారు. పాస్ కాకపోతే ఏమిటి కనీసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో సీటు ఇప్పించలేని ఎమ్మెల్యే ఎందుకంటూ హాస్యం పండించారు జూలకంటి. అలాంటి పరిస్థితుల్లో ఏ ఎమ్మెల్యే అయినా సీటు ఇప్పించలేడంటూ కార్యకర్త కోరిక తీర్చలేక.. సమాధాన పరచలేక సహనం పాటించే పాత్రలో జీవీ ఆంజనేయులు జీవించారు. అనంతరం పది పాస్ కాని విద్యార్థికి హెడ్‌మాస్టర్ లేదా ఎస్పీ ఉద్యోగం కావాలంటు ఎమ్మెల్యే అరవింద్ బాబు, బాలయ్య బాబు, పవన్ కల్యాణ్‌తో సినిమా డైరెక్షన్ ఇప్పించాలంటూ కార్యకర్త పాత్ర పోషించిన కూన రవి నవ్వులు పూయించారు. ఈ స్కిట్ సాగుతున్నంతసేపు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ సహా ప్రతిఒక్కరూ నవ్వుతునే కనిపించారు.

**సచివాలయంలోని ఆర్ & బీ శాఖ మంత్రి కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఏపీ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు..**



## కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో చేసింది ఏమి లేదు

◆ చేసే దానిపై అసలు స్పష్టతే లేదు

◆ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**హైదరాబాద్,మహానాడు:**

తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ కేటాయింపులలో ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని విస్మరించిన తీరుపై నగరంలోని తెలంగాణ భవన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదు... చేసేది ఏమీ లేదు, కనీసం చేసేదానిపై స్పష్టత కూడా లేదు. తెలంగాణ బడ్జెట్ 2025లో ఉపముఖ్యమంత్రి భట్టిగా ప్రసంగం పూర్తిగా అవాస్తవాలతో కూడింది. 150 పేరాగ్రాఫ్లతో 72 పేజీలతో బడ్జెట్ ను మొక్కుబడిగా గత సంవత్సరం బడ్జెట్ ను మక్కీకి మక్కి దించుతూ బడ్జెట్ ప్రవేశపెట్టడం తప్పదు అనే రీతిలో బడ్జెట్ను ప్రవేశపెట్టారు గాని ప్రజా సంక్షమం, రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్టు కనబడడం లేదు. ప్రభుత్వము ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా పాలనపై ఇంకా పట్టులేదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో, అభివృద్ధి ఫలాలు అందజేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి సుమారు 11 బడ్జెట్లు ప్రవేశపెట్టిన పూర్తిగా అవాస్తవంగా ఇంత ఘోరమైన బడ్జెట్ ఏ బడ్జెట్ లేదు. గత బడ్జెట్ లో కేటాయించిన నిధులను ఖర్చు చేయకుండా మళ్లీ ఆ బడ్జెట్ అంకెలనే ప్రవేశపెట్టి అంకెల గారడిలో చిత్తశుద్ధి కనిపించింది కానీ, ప్రజలకు చేయాల్సిన దానిలో ఎటువంటి స్పష్టత లేదు.

తెలంగాణ రాష్ట్రానికి ఆదాయ వనరులలో సింహ భాగంగా సుమారు 60 శాతం రాబడి హైదరాబాదు నుంచి వస్తుంది. గత పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసి హైదరాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాము కనుకే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థాయిలో అభివృద్ధి చెందింది. సుమారు అరవై శాతం రాబడి తెచ్చిపెట్టే హైదరాబాదు నగరాన్ని బడ్జెట్లో పూర్తిగా విస్మరించింది ఈ ప్రభుత్వం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నగరానికి నలువైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, పెద్దలు కేసీఆర్ గారి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆస్పత్రుల నిర్మాణ పనుల్లో ఎటువంటి పురోగతి లేదు.మెట్రో రైల్ - 2,3 ఫేస్ లో గతంలో కేటాయించిన నిధులనే విడుదల చేయలేదు. దీంతో ఓల్డ్ సిటీ మెట్రో పనులు నత్తనడకన సాగుతున్నాయి. మెట్రో నిర్మాణంలో ప్రభుత్వానికి నిర్దిష్ట కాల పరిమితి లేదు. ప్రజా అవసరాలకు రాయదుర్గం - శంషాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రోను కొనసాగించాలని చెప్పినా, ఆందోళన చేసినా... ఉన్న నగరాన్ని విస్మరించి ఊహాలనగర అభివృద్ధిపై రాష్ట్రం నుంచి ఎటువంటి నిధులు కేటాయించకుండా కేవలం కేంద్ర నిధులపై ఆధారపడడం చూస్తుంటే మెట్రో పనులు ఇప్పట్లో పూర్తయ్యే అవకాశాలు కనబడట్లేదు.

నార్త్ హైదరాబాద్ మెట్రో అభివృద్ధి పనుల్లో ఎటువంటి ముందడుగు లేదు. ఫోర్త్ సిటీలో స్పోర్ట్స్ సిటీ, స్కిల్ ఇండియా పేరుతో ప్రభుత్వం చేస్తున్న హైరానాకు గ్రేటర్ హైదరాబాద్ వాసులు గందరగోళానికి గురవుతున్నారు. ఫోర్త్ సిటీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం ఇన్సైడ్ ట్రేడింగ్, భూదందా చేస్తున్నారు.బడ్జెట్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి కెసిఆర్ ప్రభుత్వం నిరుత్సాహపరిచిందని అవాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి బట్టి గారు, కేవలం గ్రేటర్ హైదరాబాద్ లోనే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్ళను నిర్మించి ఇప్పటికే 70 వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించిన విషయం తెలుసుకొని మాట్లాడాలి.

గత బడ్జెట్లో నియోజకవర్గానికి 3000 ఇండ్లు ఇస్తామని చెప్పి 22,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా అరచి పెట్టిన దాఖలాలు లేవు. ఇక గ్రేటర్ హైదరాబాదులో మౌలిక వసతులు, శాంతిభద్రతల నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనబడుతుంది. గ్రేటర్ హైదరాబాదులో దాదాపు 40 శాతం వీధిలైట్లు వెలగడం లేదు. వీధిలైట్ల నిర్వహణ కూడా ప్రభుత్వానికి చేతనవడంలేదు. మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలకై నగరంలో 10 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది.

కానీ వాటి నిర్వహణ లేక రోజురోజుకు నగరంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. పోలీస్ శాఖ నుంచి ఎన్ని వినతులు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోక సీసీ కెమెరాల నిర్వహణ కూడా లేకుండా పోయింది. తద్వారా నగరంలో రోజురోజుకి క్రైమ్ రేట్ పెరుగుతూ ఉంది.

జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాలేదనే కోపంతోనే హైదరాబాద్ ప్రజలపై పగబట్టి తన అక్కసును వెళ్లబుచ్చుతుంది. హైదరాబాద్ నగరంలో 31 ఫ్లైఓవర్ ల పనులు, 17 అండర్ పాస్‌ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటు. కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదు.

తెలంగాణకు గుండెకాయ అయినా హైదరాబాద్ నుంచి ఒక్క శాసనసభ్యుడు, ఒక ఎమ్మెల్సీ కూడా మంత్రి పదవికి అర్హుడు కాడా. ఒక్క మంత్రి పదవి ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే హైదరాబాద్ నగరం సేవారంగంలో ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పుకోవడం విడ్డూరం. గత మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 - 23 సంవత్సరానికి గాను 2,41,275 కోట్ల ఐటీ ఎగమతలను సాధించిందంటే అది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, నాటి మంత్రి కేటీఆర్ ప్రణాళికలతోనే సాధ్యమైంది. బడ్జెట్ ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పూడికతీత పనులు చేపట్టినట్టు చెప్పిన అబద్ధాలు చూస్తుంటే గత పాలకులు ఏనాడు మౌలిక వసతుల నిర్వహణలో భాగంగా పూడికతీత పనులు చేయ లేదా...? చేయకుండానే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందా...?

అబద్దాలను చెప్పుకుంటూ చివరకు మోరీలను కూడా సాఫ్ చేశామని చెప్పుకొనే దిగజారే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం చేరుకుంది. వీరి మాటల్లో భావదారిద్రం తప్పా హైదరాబాద్ నగరాభివృద్ధిపై ఇటువంటి ప్రణాళికలు కనిపించడం లేదు. ప్రభుత్వం చేసింది లేక, చేసేది లేక, చేయబోయే దానిపై స్పష్టత లేదు. ధనార్జన ధ్యేయంగా కార్యాచరణ కనపడుతుంది తప్పా ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వ ఆసక్తి కనబడట్లేదు.

హెచ్ఆర్‌డిసిఎల్, ఎస్ఎన్‌డిపి, ఎస్ఆర్‌డిపి పనులపై బడ్జెట్లో అసలు దాని ప్రస్తావనే లేదు. పోనీ ప్రభుత్వానికి హెచ్ ఆర్ డి సి ఎల్, ఎస్ ఎన్ డి పి, ఎస్ ఆర్ డి పి పనులపై నగరానికి చెందిన శాసనసభ్యులుగా మేము చెబుదామంటే వినే పరిస్థితిలో లేరు. రెండు మూడు రోజుల్లో జరిగే బడ్జెట్ సమావేశాల్లో హైదరాబాదు నగరంపై ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరిస్తాం, ప్రభుత్వాన్ని నిలదీస్తాం. అప్పటికి ప్రభుత్వం చలించకుంటే ఆందోళన, ధర్నాలు నిర్వహిస్తాం

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శుక్రవారం 21, మార్చి 2025

## అన్ని వర్గాల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం

◆ **మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**




**అమరావతి, మహానాడు:** సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందా లన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ అంశంపై మంత్రి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ కోసం ఏక సభ్య కమిషన్ నియమించాం. ఈ కమిషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజించాలని కమిషన్ ప్రతిపాదించింది. మెదటి గ్రూప్ లో రెల్లి, అనుబంధ కులాలు, రెండో గ్రూప్‌లో మాదిగ, అనుబంధ కులాలు, మూడవ గ్రూప్‌లో మాల, అనుబంధ కులాలుగా విభజించిందని వివరించారు.

ఇందులో మొదటి గ్రూపుకు ఒక శాతం, రెండో గ్రూప్‌కు 6.5 శాతం, మూడో గ్రూప్‌కి 7.5 శాతం రిజర్వేషన్ కల్పించాలని కమిషన్ ప్రతిపాదించింది. జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని పలువురు సభ్యులు కోరారు. కొత్త జిల్లాల నేపథ్యంలో జనాభా లెక్కలు సరిగా లేనందున భవిష్యత్తులో జనాభా లెక్కలు జరిగిన తర్వాత జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని కమిషన్ సూచించిందని, సభ్యులందరూ ఈ ప్రతిపాదనను ఆమోదించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు.

## హరిశ్చంద్రాపురం-నకరికల్లు ప్రాజెక్ట్‌పై ప్రభుత్వ వైఖరి ఏమిటి?

◆ **ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



**అమరావతి, మహానాడు:** హరిశ్చంద్రాపురం-నకరికల్లు ప్రాజెక్ట్ నిర్మాణంపై ప్రభుత్వ వైఖరి ఏమిటి? నాగార్జున సాగర్ కుడికాలువపై ఉన్న లిఫ్ట్ వ్యవస్థను తక్షణమే పునరుద్ధరించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అసెంబ్లీలో కోరారు. నాగార్జున సాగర్ కుడికాలువ మరమ్మతులు పూర్తిచేసి, లిఫ్ట్ వ్యవస్థను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.. వైసీపీ ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ల నిర్వహణను పూర్తిగా విస్మరించింది. కనీసం షట్టర్లకు గ్రీజు కూడా పెట్టకుండా రైతుల ప్రయోజనాలను గాలికి వదిలేసింది.. ఆయకట్టు స్థిరీకరణ పెంపునకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తే, గత ప్రభుత్వం ఉన్న ఆయకట్టుని నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానంలో భాగంగా రూ. 6 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన హరిశ్చంద్రాపురం-నకరికల్లు ప్రాజెక్ట్ కి టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్ల ను కూడా ఫైనల్ చేసిందని, ఆ ప్రాజెక్ట్ లో గత ప్రభుత్వం రూపాయి పనిచేయలేదని, ఆప్రాజెక్ట్ ను ఎప్పుడు పూర్తిచేస్తారో చెప్పాలని ప్రత్తిపాటి పుల్లారావు కోరారు.

## ఆ రోజు రాత్రి గంట పాటు లైట్లు ఆపేయండి

◆ **ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్**

**విజయవాడ, మహానాడు:** ఏపీ రాష్ట్రప్రజలకు గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కీలక పిలుపునిచ్చారు. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ ఎర్త్ అవర్ గ్లోబల్ ఉద్యమంలో భాగంగా మార్చి 22న శనివారం రాత్రి 8.30 గంటల నుంచి 9.30



గంటలవరకు ఒక గంటపాటు విద్యుత్ దీపాలు ఆఫ్ చేయాలని కోరారు. అన్ని అనవసరమైన లైట్లను స్వచ్ఛందంగా ఆపివేసి 'ఎర్త్ అవర్' పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యతరాలకు మెరుగైన ప్రపంచాన్ని అందించడంలో మన వంతు పాత్ర పోషించినట్లవుతుందన్నారు.

## టీడీపీ ఆఫీసుపై దాడికి గుంటూరు మిర్చియార్డులో వ్యూహం!

◆ **సర్కారు మారినా యార్డులో వైసీపీ ఆపరేటర్ల తిష్ఠ!**

◆ **అడుగడుగునా రైతుకు అన్యాయం**

◆ **తక్షణం ప్రక్షాళన చేయాలి**


◆ **శాసనసభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్**



**అమరావతి, మహానాడు:** గత ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడికి వ్యూహ రచన ఆసియా లోనే అతిపెద్దదైన గుంటూరు మిర్చి యార్డులో జరిగిందని అసెంబ్లీ లో పొన్నూరు శాసన సభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గుంటూరు మిర్చియార్డు లో ఇప్పటికీ వైసీపీ వారు నియమించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉండడం వల్ల వైసీపీ లైసెన్స్ దారులకు అనుకూలంగా బిల్లులు తారుమారు చేస్తున్నారు. ఆ యార్డును త్వరతగతిన ప్రక్షాళన చేసి అసలైన రైతులకు న్యాయం చేయాలి.



గురువారం పార్లమెంటు భవనంలో కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ఎంపీలు, కొత్తగా ఎంపికైన ఇద్దరు ఎమ్మెల్సీలు, ఇతర సీనియర్ నాయకులు.. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలను అమిత్ షా అభినందించారు. రాష్ట్రంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉత్సాహంగా పనిచేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని సూచించారు.



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అన్న ఎన్టీఆర్ నటించిన "దాన వీర శూర కర్ణ" సినిమాలోని సూపర్ హిట్ డైలాగ్ చెప్పి, అలరించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమ రాజు

## చెరువులో మునిగి పిల్లల మృతి బాధాకరం!

◆ **డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

**దర్శి, మహానాడు:** కురిచేడు చెరువు మునిగిపోయి ఇద్దరు పిల్లల మృతి చాలా బాధాకరం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కురిచేడు లోని మాల పల్లెలో గురువారం చెరువులో ప్రమాదవశాత్తు మునిగి ఇద్దరు చిన్నారులు బత్తుల అభిషేక్(10), బత్తుల పాల్ అన్నదమ్ములు మృతి చెందారు. బాధిత కుటుంబానికి లక్ష్మి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వపరంగా వారికి సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

కాగా, సంఘటనపై పోలీస్ శాఖతో మాట్లాడినట్లు డాక్టర్ లక్ష్మి చెప్పారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, వీఆర్వోలు, స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో చైతన్యం కలిగించాలని కోరారు.





## ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే 'జీరో పావర్టీ-పీ4'!

◆ **ఉగాది రోజు ప్రారంభోత్సవానికి సన్నాహాలు**

◆ **ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**అమరావతి, మహానాడు:** 'జీరో పావర్టీ-పీ4' (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్) పురోగతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. మార్చి 30న ఉగాది రోజు ప్రారంభోత్సవ సమావేశంపై ప్రధానంగా అధికారులతో చర్చించారు. మహిళలు, గ్రామీణ ప్రజలను పీ4లో ప్రధాన భాగస్వాముల్ని చేయాలని... దీని అమలులో పారదర్శకత, విధాన రూపకల్పన అవసరమని అధికారులకు స్పష్టం చేశారు. పీ4 విధానాన్ని మరింత మెరుగు పరిచేందుకు ప్రజల నుంచి అభిప్రాయాల్ని తీసుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక ఫలితాలను దృష్టిలో పెట్టుకుని... పీ4 సొసైటీని ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో నెలకొల్పాలన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా... మరింత మంది పీ4 విధానాన్ని అర్థం చేసుకుని ప్రయోజనం పొందేలా సన్నాహాలు జరగాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు.

### ఆర్థిక అసమానతలు తగ్గించాలనే సంకల్పం

స్వర్ణాంధ్ర-2047 విజన్ పది సూత్రాల అమలులో భాగంగా 'జీరో పావర్టీ-పీ4'ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడు తోంది. ప్రజల ఆర్థిక వృద్ధికి చురుకుగా దోహదపడేలా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చూడటమే పీ4 ప్రధాన లక్ష్యం. ఆర్థికంగా సంపన్నులైన అగ్రశ్రేణి 10 శాతం కుటుంబాలు... పేదరికంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేద కుటుంబాలకు మార్గదర్శకత్వం వహించడంతో పాటు వారి ఆర్థిక ఎదుగుదలకు మద్దతుగా నిలిచేలా చేస్తాయి. పీ4 అమలు ద్వారా సామాజిక-ఆర్థిక అంతరాలను తగ్గించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు.



## కళాకారులకు ఆశాకిరణం.. "అమరావతి చిత్ర కళా వీధి"

**- పోస్టర్‌ను ఆవిష్కరించిన పవన్ కల్యాణ్**

**అమరావతి, మహానాడు:**

'అమరావతి చిత్ర కళా వీధి" పోస్టర్‌ను ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటితో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, ఈ ప్రత్యేకమైన కళా ఉత్సవం ఆంధ్రప్రదేశ్‌లోని కళాకారులందరికీ ఒక ఆశాకిరణంలా నిలుస్తుందని అన్నారు. ప్రతిభా వంతులైన కళాకారులు వారి కళను ప్రదర్శించ డానికి, గుర్తింపు పొందడానికి ఒక వేదికను అందించడంలో తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

తేజస్వి మాట్లాడుతూ, ఏళ్ళుగా విస్మరించ బడిన కళాకారులను ప్రోత్సహించడానికి సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం ఒక వాగ్దానం మాత్రమే కాదని, కళాకారుల సాధికా రతకు ఒక స్పష్టమైన చర్య అని, కళాకారుల సంఘం నుండి అపూర్వమైన స్పందన లభించిం దన్నారు.

2025 ఏప్రిల్ 4న రాజమహేంద్రవరం, లాలా చెరువు రోడ్డులో జరగనున్న "అమరావతి చిత్ర కళా వీధి" కార్యక్రమం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేయడం విశేషం. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి కళాఖండాలను ప్రదర్శించి విక్రయించడానికి, కళాభిమానులతో ప్రత్యక్ష సంభాషణకు అవకాశం కల్పించనుంది.

## ముస్లింల పట్ల కూటమి సర్కార్ నిర్లక్ష్యం

**- మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా ఆగ్రహం**

**కడప, మహానాడు:**

కూటమి ప్రభుత్వం ముస్లీం మైనార్టీల పట్ల వ్యతిరేకంగా పాలనను సాగిస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా మండిపడ్డారు. వైయస్ఆర్‌జిల్లా కడపలోని క్యాంప్ కార్యా లయంలో హజ్ కమిటీ మాజీ ఛైర్మన్ గౌస్ ఆజంతో కలిసి గురువారం మీడియాతో మాట్లా డారు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్లడం కోసం విజయవాడలో ఏర్పాటుచేసిన ఎంబార్కేషన్ పాయింట్, ఆపరేషన్లను రద్దు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఈ మేరకు 18వ తేదీన లేఖ విడదలైనా చంద్రబాబు దీనిపై దీనిపై ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. ఇంకా ఆయన ఏమన్నా రంటే...

విజయవాడ నుంచి పవిత్ర హజ్ యాత్రకు ముస్లీంలు వెళ్ళేందుకు గతంలో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చి విజయవాడలో ఎంబార్కేషన్ పాయింట్‌ను మంజూరు చేయించింది. ఇందుకోసం ముఖ్య మంత్రిగా వైయస్ జగన్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కేంద్రం నుంచి దీనిని సాధించారు. అప్పటికే దేశంలో 22 ఎంబార్కేషన్ పాయింట్లు నడుస్తుండగా 23వ పాయింట్‌ను విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్టుకు కేటాయించారు. అంతకు ముందు రాష్ట్రానికి చెందిన హాజీలు ఇతర రాష్ట్రాల నుంచి హజ్‌కు వెళ్ళేవారు. అటు వంటి ఈ సదుపాయాన్ని తాజాగా కేంద్రం తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది.

సెంట్రల్ హజ్ కమిటీ ఆఫ్ ఇండియా, ఏపీ స్టేట్ హజ్ కమిటీ నుంచి వచ్చిన రిప్రజెంటేషన్



మేరకు పరిశీలన చేసిన తర్వాత విజయవాడలో ఎంబార్కేషన్ పాయింట్ తీసేస్తున్నట్టు కేంద్రం నుంచి వచ్చిన లెటర్‌లో పేర్కొన్నారు. దీంతో పాటు ఫ్లైట్ ఆపరేషన్లను కూడా నిలుపుదల చేస్తున్నామని ప్రకటించారు. హజ్ యాత్రీకులకు గత ప్రభుత్వంలో అందిన సదుపాయాన్ని కేంద్రం తొలగిస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టనట్లుగా వ్యవహరించడం దారుణం. తక్షణం కేంద్రంతో సంప్రదించి తిరిగిదానిని కొనసాగించే ప్రయత్నం కూడా చేయలేదు.

## కాంగ్రెస్ హామీల అమలుకు ప్రజల నిరీక్షణ!

◆ **మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**

**సనత్‌నగర్, మహానాడు:** ఎన్నికలముందు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం సికింద్రాబాద్ లోని తహశీల్దార్ కార్యాలయంలో సికింద్రాబాద్, అమీర్ పేట తహశీల్దార్ మండలాల పరిధిలోని 69 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు.

సికింద్రాబాద్ తహశీల్దార్ పరిధిలో 37 చెక్కులలో 20 కల్యాణ లక్ష్మి, 17 షాదీ ముబారక్, అమీర్ పేట తహసిల్దార్ పరిధిలో 15 మందికి కల్యాణ లక్ష్మి కింద చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల కోసం వచ్చిన పలువురు లబ్దిదారులు తులం బంగారం ఎప్పుడు ఇస్తారు సారూ అని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటినా ఇప్పటి వరకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల వెంట ఇస్తామన్న తులం బంగారం హామీ అమలుకు నోచుకోలేదని, లబ్ధిదారులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అత్తిలి మల్లికార్జున్ గౌడ్, సికింద్రాబాద్ తహసిల్దార్ పాండు నాయక్, అమీర్ పేట తహసిల్దార్ కార్యాలయ అధికారులు కిరణ్ కుమార్, కుమార స్వామి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రేమ్ కుమార్, శేఖర్, లక్ష్మీపతి, కూతురు నర్సింహ, రాజేష్ ముదిరాజ్, ఆంజనేయులు, మహేష్ యాదవ్, బలరాం, జమీర్, నోమాన్, వనం శ్రీనివాస్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

### వాస్తవానికి దూరంగా రాష్ట్ర బడ్జెట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవానికి దూరంగా



ఉన్నదని, అది తూతూ బడ్జెట్ అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గత సంవత్సరం బడ్జెట్ లో ప్రకటించిన నిధులలో ఎంత మేర ఖర్చు పెట్టారో కూడా ప్రజలకు స్పష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలనే కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో పొందుపర్చడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు గత బడ్జెట్ లో కూడా ప్రకటించారని, ఎక్కడ ఇచ్చారో చూపిస్తారా అని ప్రశ్నించారు.

## త్వరలో టీడీపీలో చేరతాను..

● **టీడీపీలో చేరనున్నట్లు ప్రకటించిన మర్రి రాజశేఖర్**

● **2019లో నాకు మంత్రి పదవి ఇస్తానని జగన్ ఇవ్వలేదు**

● **పార్టీ కోసం కష్టపడిన నన్ను జగన్ గుర్తించలేదు : మర్రి రాజశేఖర్**

**గుంటూరు, మహానాడు:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీలోకి వెళ్తున్నట్టు ప్రకటించారు. 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న వైఎస్ జగన్‌పై అభిమానంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను.. నాలుగు సంవత్సరాలు అధికారం వదులుకొని జగన్ కోసం పార్టీ మారిన నన్ను గుర్తించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీసారి జగన్ మాట ఇచ్చిన తర్వాత ఆ మాట నిలబెట్టుకోకపోవడం.. నన్ను తీవ్రంగా బాధించిందన్నారు. అయితే, 2019లో నాకు మంత్రి పదవి ఇస్తానన్నారు. బహిరంగంగా సభలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీ అధ్యక్షుడుగా పని చేశాను. పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశా.. 53,000 ఓట్లతో ఓడిపోయిన వారికి ఇక్కడ ఇంఛార్జ్‌గా బాధ్యతలు ఇవ్వడం నాకు అర్థం కావడం లేదు.. నాకు ఇంఛార్జ్ పదవీ ఇస్తామని చెప్పి



మళ్ళీ గుంటూరులో ఓడిపోయిన వాళ్ళని ఇక్కడ ఎందుకు తెచ్చారో అర్థం కాలేదని మర్రి రాజశేఖర్ తెలిపారు.

ఒకప్పుడు సభ్యులంతా పలకరించుకునేవాళ్లం
ఇప్పుడు కలుషితమై బద్ధశత్రులుగా మారారు
గతేడాది అసెంబ్లీ సమావేశాల్లో బూతులు వినలేక టీవీలు కట్టేసేవారు
ఇప్పుడు గర్వంగా చెప్తున్నా... కౌరవ సభ గౌరవ సభగా మారింది
క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు నాయుడు



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, మార్చి 2025 ||



# రాజకీయాలు వ్యక్తిగత విభేదాలకు కాదు..

# ప్రజాసేవకు!

**విజయవాడ, మహానాడు:**

వినోదం ఒక సందేశం... డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పిన డైలాగులు వినగానే ఎన్టీఆర్ గుర్తొచ్చారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బ్రహ్మాండంగా నటించారు. కార్యకర్త నాయకుడిని ఎలా అడుగుతాడో మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కూడా అలాగే అడిగారు. ఆంజనేయులు కూడా ఎమ్మెల్యే ఎలా స్పందించాలే అలాగే స్పందించి నటించారు(నవ్వుతూ). కానీ ఈ తంతు ఇప్పుడు లేదు ఒకప్పుడు ఉండేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

విజయవాడ ఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై, మాట్లాడారు. సీఎం ఇంకా ఏమన్నారంటే.. ఎమ్మెల్యేలంతా ఈ విధంగా ఉత్సాహంగా ఉంటే ఆసుపత్రులకు వెళ్లే అవసరం ఉండదు. అందరం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటాం.. ఎవరిపైనా ఒత్తిడి ఉండదు. అవసరమైతే హెల్త్ బడ్జెట్ తగ్గించి ఎంటర్టైన్మెంట్, స్పోర్ట్స్ బడ్జెట్ పెంచండి(గట్టిగా నవ్వుతూ). ప్రతిపక్షం, అధికార పక్షం అనేది ప్రజాసమస్యలపై పోరాడటానికి తప్ప వ్యక్తిగత విభేదాలు పెట్టుకోవడానికి కాదు. ఒకప్పుడు సభ్యులంతా ఆప్యాయంగా పలకరించుకునేవాళ్లం. కానీ ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయాలు కలుషితం అయ్యాయి. బద్ధశత్రులుగా మారారు. మర్రి చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఓ అంశంపై నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమోషన్‌లో బల్ల గుద్ది చెప్పాను. చెన్నారెడ్డికి కోపం వచ్చి బల్ల ఎందుకు గుద్దావు... ఏమనుకుంటున్నావు నువ్వు అని నన్ను ప్రశ్నించారు. గుద్దుతాను ఏం చేస్తారు అని నేను కూడా గట్టిగా ప్రశ్నించగానే వెంటనే కూర్చున్నారు.

అసెంబ్లీ అనేది ప్రజలకు జావాబుదారీతనంగా ఉండాలి... అసెంబ్లీలో మనం మాట్లాడే ప్రతి మాట రాష్ట్రం మొత్తం వెళ్తుంది. గతేడాది వరకు అసెంబ్లీ సమావేశాలు జరిగితే ప్రజలు టీవీలు కట్ చేశారు వారి బూతులు వినలేక. కానీ ఇప్పుడు గర్వంగా చెప్తున్నా... కౌరవ సభ గౌరవ సభగా మారింది. ప్రజలకు కావాల్సింది సమస్యల పరిష్కారం. బూతులు తిడితే తిట్టిన వారికి ఆనందం కలిగిస్తాయి తప్ప ప్రజలకు కాదు. జీవితాంతం క్రీడలు పెద్ద కార్యక్రమంగా ఉండాలి. ఎప్పుడూ చూడని విధంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొన్నారు. అసెంబ్లీ కూడా అర్థవంతంగా జరిగింది.

ఎన్డీయేలో ఉండే ఎమ్మెల్యేలంతా శాశ్వతంగా ఎమ్మెల్యేలుగా ఉండాలి. ప్రజలకు కావాల్సింది చేసి వారికి వివరించాలి. కూచిపూడి నా మనసుకు చాలా దగ్గరగా ఉంటుంది. తెలుగువారి వారసత్వం కూచిపూడి. ఆ గ్రామాన్ని, ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తే ఎవరైనా వచ్చి నేర్చుకుంటే అది ప్రపంచమంతా వెళ్తుంది. కూచిపూడి నాట్య ప్రదర్శన వీడియోను తప్పకుండా చూస్తాను. త్వరలో ప్రధాని సభలో కూచిపూడి నాట్య ప్రదర్శనకు అవకాశం కల్పిస్తాం.

మనకు రెండు వారసత్వాలు ఉన్నాయి..ఒకటి కూచిపూడి నాట్యం, రెండు వెంకటేశ్వరస్వామి. నా జీవితంలో ఎప్పుడూ లేని విధంగా బాగా వినోదం పొందాను. వచ్చే ఏడాది కూడా ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తాం.





















ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, స్పీకర్ డిప్యూటీ స్పీకర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

08

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, మార్చి 2025 ||


















**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, స్పీకర్ డిప్యూటీ స్పీకర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.**


























జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
09
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 21, మార్చి 2025 ‖

# చట్టప్రకారమే స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు మాత్రమే ప్రకటనలు చేశా

## - విజయ్ దేవరకొండ



బెట్టింగ్ యాప్స్ కు హీరో విజయ్ దేవరకొండ ప్రచారం చేశాడనే రూమర్స్ ప్రసారమవుతున్న నేపథ్యంలో ఆయన టీమ్ ఈ అసత్య వార్తలపై క్లారిటీ ఇచ్చింది. స్కిల్ బేస్డ్ గేమ్స్ కు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రచారం నిర్వహించాడని, ఆ కంపెనీలు చట్టప్రకారమే నిర్వహిస్తున్నాయని ఈ సందర్భంగా విజయ్ పీఆర్ టీమ్ తెలియజేసింది. ఆన్ లైన్ స్కిల్ బేస్డ్ గేమ్స్ అనుమతి ఉన్న ప్రాంతాలకు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రచారకర్తగా పరిమితమయ్యారు. విజయ్ దేవరకొండ ఏ యాడ్ చేసినా, ఏ కంపెనీకి ప్రచారకర్తగా ఉన్నా ఆ కంపెనీని లీగల్ గా నిర్వహిస్తున్నారా లేదా అనేది ఆయన టీమ్ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ కంపెనీ లేదా ప్రొడక్ట్ కు చట్టప్రకారం అనుమతి ఉంది అని వెల్లడైన తర్వాతే విజయ్ ఆ యాడ్ కు ప్రచారకర్తగా ఉంటారు. విజయ్ దేవరకొండ అలాంటి అనుమతి ఉన్న ఏ 23 అనే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా పనిచేశారు. రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని గతంలో పలుమార్లు గౌరవనీయ సుప్రీం కోర్టు తెలియజేసింది.

ఏ 23 అనే కంపెనీతో విజయ్ దేవరకొండ ఒప్పందం గతేడాది ముగిసింది.



# 'జాక్-కొంచెం క్రాక్'లో నవ్విస్తూనే బాధ్యతతో ఉండే పాత్రలో కనిపిస్తాను - సిద్ధు జొన్నలగడ్డ

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'జాక్ – కొంచెం క్రాక్'. వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది.

ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్ సినిమా మీద పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కిస్ అంటూ సాగే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "మూవీకి 'జాక్ – కొంచెం క్రాక్' అనే టైటిల్ పెట్టటానికి కారణం.. రైమింగ్‌తో పాటు హీరో క్యారక్టరైజేషన్. సినిమా చూస్తే అర్థమవుతుంది. ప్రతి మనిషి లైఫ్‌లో ఓ గోల్ ఉంటుంది. అయితే ఏ పని చేస్తున్నామనే దాంతో పాటు ఆ పనిని మనం ఎలా చేస్తున్నామనేది కూడా చాలా ఇంపార్టెంట్. ఓ పనిని ఇలానే ఎందుకు చేయాలి.. మరోలా నేను చేస్తానని కొందరు అంటుంటారు. అలాంటి వాడిని చూస్తే మనం క్రాక్ అంటుంటాం. అందుకనే ఈ టైటిల్ పెట్టాం. హీరో క్యారెక్టరైజేషన్ గురించి భాస్కర్ చెప్పగానే నచ్చి సినిమా చేయటానికి ఒప్పుకున్నాను.

నేను కూడా రైటర్‌ని కాబట్టి కొన్ని ఇన్‌పుట్స్ ఇచ్చాను.. దాన్ని భాస్కర్‌గారు ఆయన కథకు అనుగుణంగా డెవలప్ చేశారు. ప్రేక్షకులను నవ్విస్తూనే రెస్పాన్సిబుల్‌తో ఉండే పాత్రలో కనిపిస్తాను. ఏప్రిల్ 10న మూవీ రిలీజ్ అవుతుంది" అన్నారు.




# మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్‌కు విజయ్ దేవరకొండ

ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరిగే మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ యొక్క వార్షిక ఏకత్వ దినోత్సవ వేడుక 2025 ఈ ఏడాది విజయ్ దేవరకొండ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారని మరింత ప్రత్యేకంగా జరిగింది. సురారంలోని మల్లారెడ్డి క్రికెట్ గ్రౌండ్ లో ఈ వేడుక మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సిహెచ్ మల్లారెడ్డి, మల్లారెడ్డి గారు యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛైర్మన్, డా. భద్రారెడ్డి గారు , మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ ఛైర్మన్, డా. సిహెచ్ ప్రీతి రెడ్డి గారు , మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ ఛైర్మన్, స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నితిన్ , స్టార్ హీరో తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. మల్లారెడ్డి ఎప్పటికప్పుడు చెబుతుంటారు పాలు, పూలు అమ్మి ఈ స్థాయికి వచ్చానని, దేశం గర్వించదగిన మూడు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, కానీ అందులో అంతకన్నా ఆయనకు విద్యార్థుల ప్రేమ ఎంతో విశేషమైనదని అన్నారు. "మనకు నచ్చిన పనిని చేస్తే మనం నిజంగా సంతోషంగా ఉంటాము. అందుకే సినిమాల షూటింగ్ సమయంలో సంతోషంగా ఉంటాను, సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇంకా ఆనందంగా ఉంటాను" అని విజయ్ దేవరకొండ అన్నారు.

# రాజమండ్రిలో రామ్ పోతినేని



ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమాను నిర్మిస్తోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. అందుకని చ%=ఖ్రూ%22ను వర్కింగ్ టైటిల్‌గా వ్యవహరిస్తున్నారు. రాజమండ్రిలో సెకండ్ షెడ్యూల్ ముగించుకుని చిత్ర బృందం హైదరాబాద్ వచ్చింది. రాజమండ్రిలో 34 రోజుల పాటు నాన్ స్టాప్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేసింది %=ఖ్రూ%22 యూనిట్. ఈ షెడ్యూల్‌లో రెండు పాటలతో పాటు ఒక యాక్షన్ సీక్వెన్స్, ఇంకా ఇంపార్టెంట్ టాకీ సీన్స్ షూటింగ్ చేశారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో అందమైన లొకేషన్లను అంతే అందంగా క్యాప్చర్ చేశామని చిత్ర బృందం చెబుతోంది.

రాజమండ్రిలో జరిగిన చిత్రీకరణలో హీరో రామ్ పోతినేని, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సహా రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ తదితర తారాగణం మీద సినిమా చిత్రీకరించారు. మార్చి 28వ తేదీ నుంచి హైదరాబాద్ షెడ్యూల్ మొదలవుతుందని నిర్మాతలు తెలిపారు.





# బ్రహ్మానందంపై నిర్మాత ఎస్ కేఎన్ స్పీచ్‌కు ప్రశంసలు

అత్యధిక చిత్రాల్లో నటించి గిన్నీస్ బుక్ లో స్థానం సంపాదించుకున్న హాస్య బ్రహ్మ బ్రహ్మానందం చిరకాలం మనల్ని నవ్విస్తూనే ఉండాలని అన్నారు ప్రముఖ నిర్మాత ఎస్ కేఎన్. మహా కుంభమేళాలో 150 ఏళ్ల వయసున్న సాధువులను చూశామని, బ్రహ్మానందం కూడా అలా తరతరాలు నవ్వులు పంచాలని ఎస్ కేఎన్ కోరారు. సప్తగిరి లీడ్ రోల్ చేసిన పెళ్లికాని ప్రసాద్ సినిమా ఈవెంట్ లో అతిథిగా పాల్గొన్నారు ఎస్ కేఎన్. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం గురించి నిర్మాత ఎస్ కేఎన్ ఇచ్చిన స్పీచ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక దిగ్గజ హాస్య నటుడిని గౌరవిస్తూ ఎస్ కేఎన్ మాట్లాడిన మాటలు ప్రేక్షకులను కదిలిస్తున్నాయి. ఎస్ కేఎన్ స్పీచ్ ను పలువురు ప్రశంసిస్తున్నారు. లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలకు బ్యాక్ బోన్ గా నిలిచారని చెప్పారు ఎస్ కేఎన్. బ్రహ్మానందం వీడియో చూడనిదే మాకు రోజు గడవదని, ఆయన తన కామెడీతో మనకు స్ట్రెస్ బస్టర్ అయ్యారని ఎస్ కేఎన్ అన్నారు.


# 'పెళ్లి కాని ప్రసాద్' సినిమాతో 100% ఆడియన్స్‌ని నవ్విస్తాం: హీరో సప్తగిరి

సప్తగిరి హెూల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా



ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. హీరో సప్తగిరి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. బ్రహ్మానందం గారి మాటలతో నా మనసు బరువెక్కింది. ఇది జీవితంలో మర్చిపోలేని రోజు. గురువుగారికి పాదాభివందనం. మారుతి అన్న నన్ను వాళ్ళ ఇంట్లో ఒక ఫ్యామిలీ మెంబర్ లాగా చూస్తారు. నా జీవితం మారుతి అన్నతోనే స్టార్ట్ అయింది. ఈ సినిమాకి అండ దండ కొండ లాగా నిలబడటం జీవితంలో మర్చిపోలేను. మమ్మల్ని బ్లెస్ చేయడానికి వచ్చిన నిర్మాత ఎస్కేన్ గారికి థాంక్యూ. ఈ సినిమాని రిలీజ్ చేస్తున్న హర్షిత్ రెడ్డి గారికి థాంక్యూ. ఎస్వీసిలో ఈ సినిమా రిలీజ్ చేస్తున్నందుకు వారికి రుణపడి ఉంటాను. దాదాపు ఏడాదిగా ఈ సినిమా కోసం కష్టపడ్డాం. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి చాలా అద్భుతంగా తీశాడు చాలా రోజుల తర్వాత నాకు మంచి కంటెంట్ తో ఉన్న సినిమాని ఇచ్చాడు. అభిలాష్ చాలా మంచి డైరెక్టర్ అవుతాడు. ఇండస్ట్రీ నుంచి ఈ సినిమా గొప్ప సక్సెస్ అవుతుందనే బ్లెస్సింగ్స్ ఉన్నాయి. ప్రేక్షక దేవుళ్ళు మా సినిమాని ఆదరించి గొప్ప విజయాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. సినిమా చూసే ప్రతి ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. పెయిడ్ ప్రీమియర్స్ 100% ఫుల్ అవుతున్నాయి. దయచేసి సినిమా చూడండి. బ్లెస్ చేయండి. మీ ఆశీర్వాదం కోసం ఎదురు చూస్తున్నాను'అన్నారు.

# 'మార్కో' దర్శకుడు హనీఫ్ అదేనితో దిల్ రాజు ప్రొడక్షన్స్



టాలీవుడ్‌లో నిర్మాతగా దిల్ రాజుకి ఉన్న బ్రాండ్ అందరికీ తెలిసిందే. దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి ఓ సినిమా వస్తుందంటే క్వాలిటీ విషయంలో, కంటెంట్ విషయంలో అందరిలోనూ భారీ స్థాయిలో అంచనాలుంటాయి. అలాంటి దిల్ రాజు బ్యానర్ నుంచి ఓ క్రేజీ పాన్ ఇండియన్ చిత్రం రాబోతోంది. ఈ చిత్రానికి హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'మార్కో'తో దర్శకుడు హనీఫ్ అదేని పేరు బాగానే ట్రెండ్ అయింది. అలాంటి ఓ క్రేజీ డైరెక్టర్‌తో దిల్ రాజు ప్రొడక్షన్స్ ఓ సినిమాను చేయబోతోంది. శిరీష్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ప్రస్తుతం ఇంకా ఈ ప్రాజెక్ట్ టైటిల్ ఖరారు కాలేదు. ఈ మూవీని హ బడ్జెట్‌తో పాన్ ఇండియా మల్టీస్టారర్‌గా తెరకెక్కిస్తున్నారు. మార్కోతో హనీఫ్ తనలోని మాస్, వయలెన్స్, యాక్షన్ యాంగిల్‌ను చూపించారు. ఇక ఇప్పుడు ఈయన తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. ఇక ఈ ప్రకటనతో తెలుగు ప్రేక్షకుల్లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144